సంపుటి : 18
సంచిక : 182
Vol : 18
Issue : 182

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 16 సెప్టెంబర్ 2026
Warangal, Wednesday 16 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం
# భారీ వరం

» ఆవాస్ యోజన కింద ఐదు లక్షల ఇండ్లు మంజూరు...


» ఏపీకి 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షలు కేటాయింపు

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. అందులో 5 లక్షల ఇళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో తెలుగు రాష్ట్రాలకు ఈ స్థాయిలో ఇళ్ల కేటాయింపు జరగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. 2024లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన కేటాయింపులతో పోలిస్తే ఏపీకి అదనంగా 2.25 లక్షలు.. తెలంగాణకు మరో 1.25 లక్షల ఇళ్లు మంజూరైనట్లు వివరించారు. ఇళ్ల కేటాయింపుపై కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం పలు మార్లు కోరిందని.. ఆ రాష్ట్రం అడిగిన దానికంటే ఎక్కువగానే ఇళ్లు మంజూరు చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.1.20 లక్షల ప్రాథమిక

(మిగతా 2లో...)





పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : పేదవారికి నొప్పి వచ్చినా.. రోగం వచ్చినా.. ప్రభుత్వాసుపత్రికే వెళ్తుంటారు. ప్రైవేటు హాస్పిటల్స్‌లో భారీగా డబ్బులు ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత లేక సర్కార్ దవాఖానాలకు పరుగులు తీస్తుంటారు. అయితే అక్కడ సరైన వసతులు, డాక్టర్లు లేకపోవటంతో వైద్యం అందటం లేదు. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రైవేటును ఆశ్రయించి అప్పులపాలవుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ సర్కార్ దవాఖానాల్లో వైద్యుల కొరత వేధిస్తోంది. ప్రభుత్వ బోధన, ద్వితీయ శ్రేణి ఆస్పత్రుల్లో మంజూరైన వైద్యుల పోస్టుల్లో దాదాపు 30 శాతం భర్తీ కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 7,515 మంజూరైన వైద్యుల పోస్టులకు గాను 2,238 ఖాళీగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ గణాంకాలు వెల్లడించాయి. ఇటీవల శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

రాష్ట్రంలో మొత్తం 203 ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో 35 బోధన ఆస్పత్రులు,

(మిగతా 2లో...)

# పేదలకు వైద్యం అందేదెలా?



- సంక్షోభంలో సర్కార్ ఆస్పత్రులు
- ప్రైవేటు హాస్పిటల్స్ వైపు రోగుల చూపు
- రాష్ట్రవ్యాప్తంగా 2,238 పోస్టులు ఖాళీ
- జిల్లా ఆస్పత్రులపై పెరుగుతున్న భారం

## తాగునీరు కాదు...
# గరళం

- విషతుల్యమవుతున్న హైదరాబాద్ భూగర్భ జలాలు
- పెరిగిన నైట్రేట్, ఫ్లోరైడ్ స్థాయిలు...
- ఆ నీటిని తాగితే అనారోగ్యమే...

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : అధిక జనాభా ఎక్కడైతే ఉంటుందో అక్కడ నీటి, పర్యావరణం, కాలుష్యం సమస్యలు ఉంటాయనేది జగమెరిగిన సత్యం. ఇప్పుడు హైదరాబాద్ లో అదే జరుగుతోంది. ఈ ఏడాది మరీ ఘోరంగా ఎల్ నినో ప్రభావంతో నీటి సంక్షోభంలో నగరం ఉంది. భూగర్భజలాలు అడుగంటిపోయాయి. దాంతో ప్రజలు నీటి కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పుడు ఉన్న ఆ కాస్త నీటిలో నే ప్రమాదకరంగా నైట్రేట్, ఫ్లోరైడ్ స్థాయిలు పెరిగినట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ భూగర్భ జలాల్లో ఈ విష వాయువులు పెరగడం కారణంగా ముఖ్యంగా పిల్లల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రక్త సంబంధిత వ్యాధులు, బర్త్ డిఫెక్ట్స్, ఎముకల బలం తగ్గిపోవడం లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఈ మేరకు 2023 లో ప్రీ మాన్సూన్ నుంచి పోస్ట్ మాన్సూన్ వరకు దాదాపు 44 గ్రౌండ్ వాటర్ శాంపిల్స్ ను పరీక్షించారు. ఈ పరీక్షలో 36 శాంపిల్స్‌లో లీటర్‌కు 45 ఎంజీ కంటే అధిక స్థాయిలో నైట్రేట్ ఉన్నట్లు గుర్తించారు. అలాగే మాన్సూన్ తర్వాత 40 వరకు శాంపిల్స్ ను సేకరించి పరీక్షలు జరిపారు.


(మిగతా 2లో...)

## త్వరలో నైరుతి
# నిష్క్రమణ

- ఈనెల 17 నుంచి పలాయనం ప్రారంభం
- ముగింపు దశకు వర్షాకాలం...
- ఈసీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షాలు
- అనేక జిల్లాల్లో కరువు ఛాయలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : వర్షాకాలం ముగింపు దశకు చేరుకుంది. గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా అక్కడక్కడా కురిసిన నైరుతి రుతుపవనాలు ఇక పయనం కావడానికి సిద్ధమవుతున్నాయి. ఈ వారాంతంలో వాయువ్య రాజస్థాన్ ప్రాంతం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు వాతావరణం అనుకూలంగా మారిందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణంగా సెప్టెంబర్ 17 నాటికి వీడ్కోలు పలకడం ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ, అక్టోబర్ 15 నాటికి పూర్తిగా ముగుస్తుంది.

(మిగతా 2లో...)




## సర్వే నెంబర్ ఒకరిది..
# కబ్జా మరొకరిది?

» దళిత మహిళా రైతు భూమిపై ఆక్రమణదారుల కన్ను?

» ఒకరు రిటైర్ ఆర్మీ ఆఫీసర్!

» మరొకరు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుడు?

» కబ్జాకు తెగిస్తున్న బాధ్యతల వ్యక్తులు...

పట్టించుకోని రెవెన్యూ అధికారులు?

పీపుల్స్‌డైరీ-నిఘా టీం (భూపాలపల్లి) : అధికారుల నిర్లక్ష్యం, కబ్జా దారుల అక్రమాలు తోడైతే పేద రైతులకు మిగిలేది కన్నీళ్లే అనడానికి ఈ సంఘటన అద్దం పడుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్‌లో జరిగిన కబ్జా ఘటన ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. వేరొకరి సర్వే నెంబర్‌ను అడ్డుపెట్టుకుని, ఒక దళిత మహిళా రైతుకు చెందిన విలువైన భూమిని ఆక్రమించుకునేందుకు ఒక కబ్జాదారుడు పన్ను తున్న కుట్రలు ఇప్పుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి.

**అసలేం జరిగింది? :** బాధిత దళిత మహిళా రైతుకు చెందిన భూమి సర్వే నెంబర్ వేరు, ఆక్రమ ణకు యత్నిస్తున్న కబ్జాదారుని భూమి సర్వే నెంబర్ వేరు. 2017 వరకు సదరు కబ్జాదారునికి వేరే రైతు భూమికి సంబంధించిన సర్వే నెంబర్ నమోదై ఉంది. ఆ సర్వే నెంబర్‌కు, ప్రస్తుతం వివాదంలోకి లాగుతున్న ఈ భూమికి

(మిగతా 2లో...)

## పెద్దాస్పత్రిలో
# పేదల గ్యాస్



ఎంజీఎం ఆసుపత్రిలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం

రోగులకు, డాక్టర్లకు భోజనానికి డొమెస్టిక్ సిలెండర్ వాడకం

నెలలో వందల సంఖ్యలో సిలెండర్లు దుర్వినియోగం...

కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ సిలెండర్‌ల వాడకంపై విమర్శలు

సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం

గ్యాస్ ఏజెన్సీలతో కుమ్మక్కై కాంట్రాక్టర్ లాబీయింగ్

ఈ తతంగంలో కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్నదెవరు?

ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు

2వ పేజీలో..



పీపుల్స్‌డైరీ
వరంగల్
బుధవారం, 16 సెప్టెంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 182


# సర్వేనెంబర్ ఒకరిది? కబ్జా మరొకరిది?

(మొదటి పేజీ తరువాయి)



మధ్య ఎలాంటి కొనుగోలు, అమ్మకం లేదా మార్పిడి లావాదేవీలు జరగలేదు. అలాంటప్పుడు అసలు సంబంధమే లేని సర్వే నెంబర్ రికార్డుల్లోకి ఎలా వచ్చిందనేది పెద్ద ప్రశ్నగా మారింది.

**30 గుంటల రికార్డుతో... ఎకరం 20 గుంటలపై కన్ను!**

అధికారుల రికార్డుల ప్రకారం కబ్జాదారునికి సంబంధించిన సర్వే నెంబర్‌లో కేవలం 30 గుంటల భూమి మాత్రమే నమోదై ఉంది. కానీ, సదరు వ్యక్తి దళిత మహిళకు చెందిన ఎకరం 20 గుంటల భూమిని పూర్తిగా ఆక్రమించుకోవాలని చూస్తున్నాడు. 30 గుంటల భూమి ఉన్న వ్యక్తికి, వేరే సర్వే నెంబర్‌లో ఉన్న ఎకరం 20 గుంటల భూమితో ఏం సంబంధమని బాధితురాలు ప్రశ్నిస్తోంది.

**రెవెన్యూ అధికారుల తీరుపై అనుమానాలు**

రెండు సర్వే నెంబర్లు వేర్వేరుగా ఉన్నప్పటికీ, రెవెన్యూ అధికారులు కబ్జాదారునికి కొమ్ము కాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ అధికారంతో బాధిత మహిళా రైతుకు రావలసిన 'రైతు బంధు' సాయాన్ని నిలిపివేశారనే ప్రశ్న తలెత్తుతోంది. నిజమైన యజమాని వద్ద పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదు. క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా, రికార్డులను సరిచూడకుండా కబ్జాదారునికి లబ్ధి చేకూర్చేలా అధికారులు ఎలా వ్యవహరిస్తారు?

**న్యాయం కోసం దళిత మహిళ పోరాటం**

రెండు సర్వే నెంబర్లకు ఎలాంటి లింక్ డాక్యుమెంట్లు లేవని, కావాలనే తన భూమిని లాక్కునేందుకు రికార్డుల తారుమారుకు పాల్పడుతున్నారని బాధిత మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని, కబ్జాదారుడిపై కఠిన చర్యలు తీసుకుని తనకు రావాల్సిన ప్రభుత్వ లబ్ధిని, భూమిని కాపాడాలని వేడుకుంటోంది.







# రెవెన్యూ విచారణ

- పీపుల్స్‌డైరీ కథనానికి స్పందన
- రామన్నగూడెం తండా భూ వివాదంపై క్షేత్రస్థాయి విచారణ
- ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి గైర్హాజరు...
- త్వరలో మళ్లీ విచారణ...

**పీపుల్స్‌డైరీ-రేగొండ :** రేగొండ మండలం రామన్నగూడెం తండా శివారులోని సర్వే నంబర్లు 771, 772, 773లో ఉన్న 3.15 ఎకరాల భూమికి సంబంధించి నెలకొన్న వివాదంపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఆర్డీవో ఆదేశాల మేరకు సోమవారం అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, భూమికి సంబంధించిన వివరాలను సేకరించారు.

విచారణలో భాగంగా బాధితురాలు బండి అనిత తన వద్ద ఉన్న పాత భూ పత్రాలను అధికారులకు సమర్పించారు. సుమారు 18 ఏళ్లుగా తామే సదరు భూమిని సాగు చేసుకుంటూ వస్తున్నామని ఆమె అధికారులకు వివరించినట్లు తెలిసింది. భూమికి సంబంధించిన పాత రికార్డులు, సాగు వివరాలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

అయితే ఈ భూ వివాదంలో ప్రతివాదిగా ఉన్న కొడగాని రాజేశ్వరరావుకు విచారణకు హాజరు కావాల్సిందిగా సమాచారం అందించినప్పటికీ ఆయన క్షేత్రస్థాయి విచారణకు హాజరుకాలేదు. దీంతో ఇరుపక్షాల వాదనలు పూర్తిగా నమోదు కాలేదు. ఈ నేపథ్యంలో విచారణను అధికారులు వాయిదా వేశారు. గురువారం లేదా శుక్రవారం మరోసారి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, ఇరుపక్షాల వాదనలు, భూ పత్రాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

అయితే ఈ వివాదంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి హాజరుకాకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతే కాకుండా గ్రామస్తులంతా కూడా బాధితురాలికి అండగా నిలుస్తూ భూమి ఆమెదేనని ఘంటాపథంగా చెప్పడం గమనార్హం. భూమిపై తమకు న్యాయం చేయాలని బాధితురాలు రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. అధికారులు సమగ్రంగా విచారణ జరిపి రికార్డుల ఆధారంగా వివాదానికి పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.



# పెద్దాసుపత్రిలో పేదల గ్యాస్

- ఎంజీఎం ఆసుపత్రిలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
- రోగులకు, డాక్టర్లకు భోజనానికి డొమెస్టిక్ సిలెండర్ వాడకం
- నెలలో వందల సంఖ్యలో సిలెండర్లు దుర్వినియోగం...
- కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ సిలెండర్‌ల వాడకంపై విమర్శలు
- సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం
- గ్యాస్ ఏజెన్సీలతో కుమ్మక్కై కాంట్రాక్టర్ లాబీయింగ్
- ఈ తతంగంలో కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్నదెవరు?
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు



**పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్**

పెద్దాస్పత్రిలో అతిపెద్ద అక్రమ వ్యవహారం జరుగుతోంది. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో నిత్యం వేలాది మంది పేదలు అడ్మిట్ అవుతుండడంతో పాటు వైద్య సిబ్బంది కూడా వందల సంఖ్యలో ఉంటారు. ఇక్కడికి ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా రోగుల తాకిడి ఉంటోంది. అలాంటి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచిత ఆహారం అందించటానికి ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో కేటాయించింది. ఇంకేముంది సదరు కాంట్రాక్టర్ అక్రమాలకు హద్దూ అదుపు లేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే వరంగల్ ఎంజీఎం రోగులకు ఆహారం తయారు చేసి అందించటానికి కాంట్రాక్ట్ పద్ధతిలో మెస్ కొరకు లక్షల రూపాయలకు కేటాయిస్తుంది. లక్షల రూపాయలు పెట్టి కాంట్రాక్ట్ తీసుకుని ఎంజీఎం పెద్ద డాక్టర్లను మచ్చిక చేసుకుని అక్రమాలకు పాల్పడుతూ దోచేసుకుంటున్నట్టు తెలిసింది. వేలాది సంఖ్యలో రోగులకు కావాల్సిన వంటకాలకు కావలసిన గ్యాస్‌ను నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారు. నెలకు వందల సంఖ్యలో ఇంట్లో వాడవలసిన సిలెండర్‌లను లక్షల రూపాయల కాంట్రాక్ట్ రూపంలో తీసుకున్న వ్యక్తికి ఓ ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్నట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్ పేదల కోసం అందిస్తుంటే ఇలా అక్రమంగా ఎంజీఎం మెస్‌లో భోజనం వండటానికి డొమెస్టిక్ సిలెండర్‌ల వాడకంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రోగులకు భోజనానికి అందించటానికి లక్షల రూపాయలు కాంట్రాక్ట్ పద్ధతిలో కేటాయించిన అధికారులు సైతం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పేదల సబ్సిడీ సిలెండర్ ఇలా అక్రమార్కుల చేతులకు అందించి పేదలపై భారానికి దారి తీస్తున్న ఇలాంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు

**పౌర సరఫరాల శాఖ నిర్లక్ష్యం**

రేషన్ బియ్యం విషయంలో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న పౌర సంబంధాల సరఫరా శాఖ డొమెస్టిక్ సిలెండర్‌ల విషయంపై నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వరంగల్ ఎంజీఎం రోగులకు భోజనాలు అందించటానికి కాంట్రాక్ట్ పద్ధతిలో కేటాయించిన వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం పేదలకు అందించే డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్‌లు నెలకు దాదాపు వందల సంఖ్యలో బహిరంగగా ఉపయోగిస్తున్నప్పటికీ అధికారులు దృష్టి సారించకపోవటం గమనార్హం. ఇలాంటి కాంట్రాక్టర్‌లు ఒక్కొక్కరు గా గ్యాస్ వినియోగం పై అక్రమార్జనకు పాల్పడుతున్నప్పటికీ వారి పై చర్యలు తీసుకోకపోవటంపై పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షించి పేదల గ్యాస్ దుర్వినియోగం చేయకుండా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

**ఎలా పక్కదారి పడుతున్నాయో?**

- డొమెస్టిక్ సిలెండర్‌పైనే ఎందుకింత ప్రీతి
- వందల సంఖ్యలో ఎలా లభ్యమవుతున్నాయి?

వివరాలు : వచ్చే సంచికలో

# కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డికి ఘన సన్మానం

వరంగల్, సెప్టెంబర్ 13 (పీపుల్స్‌డైరీ) : కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డిని ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఉప్పరి ఎల్లేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉప్పరి ఎల్లేష్ మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్‌గా పనిచేసిన సమయంలో ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలు మరువలేనివని అన్నారు. పరిపాలనా రంగంలో సమర్థవంతంగా పనిచేస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేసిన వ్యక్తిగా



ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.

ఉద్యోగులు, సిబ్బందితో ఎంతో ఆత్మీయంగా, కలుపుగోలుగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసే వ్యక్తిత్వం ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డిదని ఉప్పరి ఎల్లేష్ కొనియాడారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల సంక్షేమంతో పాటు విశ్వవిద్యాలయ విద్యా, పరిశోధన, పరిపాలనా రంగాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గొప్ప వైస్ ఛాన్సలర్‌గా ఆయనను అభివర్ణించారు.

కాకతీయ యూనివర్సిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని ఉప్పరి ఎల్లేష్ అన్నారు. ఆయన నాయకత్వంలో కాకతీయ యూనివర్సిటీ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యావేత్తలు తదితరులు పాల్గొని ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.



# త్వరలో నైరుతి నిష్క్రమణ...

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత దక్షిణ భారతదేశంలో ఈశాన్య రుతుపవనాల రాక మొదలవుతుంది. ఈ ఏడాది వర్షాకాలం ఆరంభం నుంచి ఇప్పటివరకు అంటే జూన్ 1 నుంచి సెప్టెంబర్ 14 వరకు దేశవ్యాప్తంగా సగటు వర్షపాతంలో దాదాపు 14 శాతానికి పైగా లోటు నమోదైంది. 'ఎల్ నినో' ప్రతికూల ప్రభావం వల్ల ఈసారి రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని వాతావరణ శాఖ మే నెలలోనే అంచనా వేసింది. వానాకాలం ఆఖరుకు వచ్చేసరికి వర్షపాతంలో లోటు 10 శాతం కంటే ఎక్కువగానే ఉండే అవకాశాలు కనిపిస్తుండటంతో, దేశంలో కరువు పరిస్థితులు దాపురించే ముప్పు ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది రాబోయే రోజుల్లో తాగునీటి నిల్వలు, జలవిద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశముంది.

వర్షాలు తక్కువగా కురిసినప్పటికీ, రైతులు ధైర్యం చేసి ఖరీఫ్ పంటల సాగును వేగంగానే పూర్తి చేశారు. గతేడాదితో పోలిస్తే ఈసారి విత్తనాలు వేసిన విస్తీర్ణం కేవలం 1.5 శాతం మాత్రమే తగ్గడం కాస్త ఊరటనిచ్చే అంశం. అయితే సకాలంలో వానలు పడకపోవడం వల్ల పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ప్రముఖ రేటింగ్ సంస్థ 'క్రిసిల్' హెచ్చరించింది. అక్టోబర్ నెలలో పంట చేతికి వచ్చే సమయంలోనే అసలు నష్టం ఎంత అనేది స్పష్టమవుతుందని స్పష్టం చేసింది.

నీటిపారుదల వసతులు సరిగా లేని వర్షాధార ప్రాంతాల్లో సాగయ్యే పంటలపై ఈ వర్షపాత లోటు తీవ్రమైన ప్రభావం చూపనుంది. ముఖ్యంగా పత్తి, సజ్జలు, జొన్నలు, మొక్కజొన్న, కంది, వేరుశనగ, సోయాబీన్ పంటలకు తగినంత నీరు అందక దిగుబడి తగ్గే ప్రమాదముందని క్రిసిల్ తన నివేదికలో పేర్కొంది. రుతుపవనాలు త్వరలోనే ముగియనుండటంతో, భూగర్భ జలాలు తగ్గడం, ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు ఆశించిన స్థాయిలో నిండకపోవడం రాబోయే రబీ సీజన్‌పై కూడా ప్రభావం చూపేలా ఉంది.

# తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ వరం...

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక సాయం అందుతుందని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. ఇతర పథకాల ద్వారా లభించే అదనపు ప్రయోజనాలను కలుపుకుంటే లబ్ధిదారులకు మొత్తం సాయం సుమారు రూ.1.70 లక్షల నుంచి రూ.1.80 లక్షల వరకు చేరుతుందని వివరించారు. అలాగే స్వచ్ఛ భారత్ అభియాన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి అదనంగా రూ.12 వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. దీంతో పేద కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడంలో మరింత ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రయోజనాలు మరింత మంది పేదలకు అందేలా కేంద్ర ప్రభుత్వం అర్హత నిబంధనల్లో కొన్ని మార్పులు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కుటుంబ నెలసరి ఆదాయ పరిమితిని గతంలో ఉన్న రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచినట్లు చెప్పారు. అంతేకాకుండా ఇంట్లో బైక్, ఫ్రిజ్ వంటి సాధారణ వస్తువులు ఉన్నంత మాత్రాన పథకానికి అనర్హులుగా పరిగణించకుండా నిబంధనలను సవరించినట్లు వివరించారు. ఈ మార్పులతో మరింత మంది అర్హులైన పేద కుటుంబాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పరిధిలోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

# పేదలకు వైద్యం అందేదెలా?

(మొదటి పేజీ తరువాయి)

16 ప్రత్యేక ఆస్పత్రులు, 152 సెకండరీ గ్రేడ్ హాస్పిటల్స్ ఉన్నాయి. ఈ ఆస్పత్రులన్నింటిలో కలిపి 36,984 పడకల సామర్థ్యం ఉంది. అయితే వైద్యుల పోస్టుల భర్తీలో అన్ని స్థాయిల్లోనూ ఒకే పరిస్థితి లేదు. ముఖ్యంగా జిల్లా స్థాయిలో ప్రజలకు ప్రధాన వైద్య సేవలు అందించే ద్వితీయ శ్రేణి ఆస్పత్రుల్లో ఖాళీల భారం ఎక్కువగా ఉంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రుల్లో 3,423 మంజూరైన వైద్యుల పోస్టులకు 758 ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు 22 శాతం పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. అదే సమయంలో ద్వితీయ శ్రేణి ఆస్పత్రుల్లో 4,092 పోస్టులకు ఏకంగా 1,480 ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ దాదాపు 36 శాతం ఖాళీలు ఉన్నాయి.

జిల్లా ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత పెరగడం వల్ల అందుబాటులో ఉన్న డాక్టర్లపై పని భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జిల్లా స్థాయిలోనే అందాల్సిన వైద్య సేవలు సక్రమంగా అందకపోతే.. రోగులు హైదరాబాద్ వంటి నగరాల్లోని పెద్ద ఆస్పత్రులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. జిల్లా ఆస్పత్రుల్లో సాధారణ వైద్యుల పోస్టులతో పాటు సర్జన్లు, గైనకాలజిస్టులు, అనస్థీషియాలజిస్టుల వంటి నిపుణుల పోస్టులను భర్తీ చేయడం అత్యవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏడాదికి సుమారు 250 నుంచి 300 మంది వైద్యులను మాత్రమే ప్రభుత్వం భర్తీ చేస్తుందని ఇలా చేస్తే.. మొత్తం ఖాళీలను భర్తీ చేయడానికి మరికొన్ని సంవత్సరాలు పట్టే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇలా అయితే పేద రోగులకు సరైన వైద్యం ఎలా అందుతుందని ప్రశ్నిస్తున్నారు.

# తాగునీరు కాదు.. గరళం...

(మొదటి పేజీ తరువాయి)

సౌత్ వెస్ట్రన్ అలాగే సెంట్రల్ ఏరియాల్లో అధిక సంఖ్యలో నైట్రేట్, ఫ్లోరైడ్ స్థాయిలు ఉన్నట్లు గుర్తించారు. అర్బన్ వేస్ట్ వాటర్, సెప్టింక్ ట్యాంక్ లీకేజీ, ఫెర్టిలైజర్ యూజ్, సీవేజ్ ఇన్ ఫిల్టరేషన్ ద్వారా హైదరాబాద్ భూగర్భ జలాలు కలుషితం అవుతున్నట్లు గుర్తించారు. అలాగే ఫ్లోరైడ్ స్థాయిలు కూడా గణనీయంగా పెరిగినట్లు స్పష్టం అవుతోంది. ఇక ఈ నీటిని తాగడం వల్ల పెద్దల కంటే పిల్లలకే అనారోగ్య సమస్యలు అధికంగా వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

హైదరాబాద్ దినదినాభివృద్ధి చెందుతూ విశ్వ నగరంగా మారుతోంది. ప్రపంచంలోని మహా నగరాల్లో హైదరాబాద్ గతేడాది 41వ స్థానానికి చేరింది. ప్రస్తుతం భారత్ లోని మెట్రో పాలిటన్ నగరాల్లో హైదరాబాద్ ఒకటి. అలాగే భాగ్యనగరంలో ప్రస్తుతం జనాభా కోటీ 20 లక్షల వరకు ఉండొచ్చని అంచనా. అంతేకాదు హైదరాబాద్‌లో ఏటా 3 శాతం జనాభా పెరుగుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. జనాభా పెరుగుదలతో పాటు నగర వాసులకు నీటి కష్టాలు కూడా పెరుగుతున్నాయి. భాగ్యనగరంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో నీళ్లు బంద్ అంటూ వస్తున్న వార్తలు మనం చూస్తూనే ఉన్నాం. భూగర్భ జలాలు అడుగంటిపోయి ఈ ఏడాది వేసవిలో హైదరాబాద్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే అసలే అంతంత మాత్రం ఉన్న నీటిలో ఇప్పుడు ప్రమాదకర విష వాయువులు ఉన్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దాంతో నగర వాసులు భయాందోళనలో ఉన్నారు.

సంపుటి : 18, సంచిక : 182

# బాగిర్తి పేట లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

- **ఘనంగా నిర్వహించిన సిపిఐ రేగొండ మండలం సమితి**



**రేగొండ సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ..** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామం లో ఘనంగా నిర్వహించరూ . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడాల సమ్మిరెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైడ్ల శాంతి కుమార్ పాల్గొని ప్రసంగించారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం నవాబ్ పెత్తందారు విధానానికి వ్యతిరేకంగా సాగిన మహోన్నత పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం ఈ పోరాటానికి నాయకత్వం వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మగ్గం మోయుద్దిన్ బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున ఉద్యమం జరిగింది ఈ పోరాటంలో పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర మరియు తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది పోరాట యోధులు వీరమరణం పొందడం జరిగింది తెలంగాణ ప్రాంతంలో నైజాం సామంత రాజులు ఎక్కడికక్కడ నిర్బంధించడం జరిగింది గ్రామాల్లో పల్లెలు పట్టణాలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముమ్మరంగా సాగింది ఈ పోరాటానికి భయపడ్డా నైజాం నవాబు దొంగ చాటుగా లొంగిపోవడం జరిగింది అప్పుడు కమ్యూనిస్టు సాయుధ పోరాటాన్ని విరమించాలని ప్రభుత్వాలు పార్టీని కోరడం జరిగింది సాయుధ బలగాల దగ్గరికి చంద్ర రాజేశ్వర్ రావు చర్చిలు చేసి సాయుధ పోరాటాన్ని విరమించడం జరిగింది కానీ ఈ సాయిధ పోరాటాన్ని వక్ర మార్గం పట్టించడానికి కొన్ని పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయి ఈ పోరాటం చేసింది కమ్యూనిస్టులు మాత్రమే ఈ పోరాటంలో ఏ పార్టీలకు సంబంధం లేదని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ పెరుమాండ్ల వీరన్న స్తూపం వద్ద నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నారపు రాజేందర్ మండల కార్యదర్శి పెంట రవి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల కృష్ణమూర్తి ఓదెలు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

- **తెలంగాణ చరిత్రను గౌరవిస్తూ అధికారికంగా వేడుకలు నిర్వహించాలి:**
- **బీజేపీ పార్టీ భూపాలపల్లి జిల్ అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి,**



**భూపాలపల్లి: సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ..** 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి, ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ వసంతకుమారికి వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించి, తెలంగాణ విమోచన పోరాటం లో పాల్గొన్న వీరుల త్యాగాలను స్మరించుకో వాలని కోరారు. అనంతరం ఏడునూతుల నిషీధర్ రెడ్డి, మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన చారిత్రక దినమని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం, ఎందరో మహనీయుల త్యాగాలు, ప్రజల పోరాట స్ఫూర్తి ఫలితంగా తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని నిషీధర్ రెడ్డి, స్పష్టం చేశారు. ఈ రోజును కేవలం ఉత్సవంగా కాకుండా తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను, మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకునే అధికారిక దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమాలు నిర్వహించి, విమోచన పోరాట వీరులకు ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయాలకు అతీతంగా గౌరవించాల్సిన అవసరం ఉందని నిషీధర్ రెడ్డి , అన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహనీయుల త్యాగాలను నేటి తరానికి తెలియజేసేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదని, తెలంగాణ చరిత్రను, పోరాట వీరుల త్యాగాలను గౌరవించే బాధ్యత అని నిషీధర్ రెడ్డి , పేర్కొన్నారు. ప్రజల చారిత్రక ఆకాంక్షను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే విషయంలో ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకూడదని, సెప్టెంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా వేడుకలు నిర్వహించి తెలంగాణ పోరాట వీరుల త్యాగాలకు తగిన గౌరవం కల్పించాలని నిషీధర్ రెడ్డి, స్పష్టం చేశారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించడం, మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలపై రైతుల కదనభేరి...కోతలు నిలిపి నిరంతర సరఫరా చేయాలి

- **24 గంటల విద్యుత్ కోసం సబ్‌స్టేషన్ ఎదుట సీపీఐ(ఎంఎల్), ఏఐయూకేఎస్ ధర్నా**
- **విద్యుత్ లేక బోర్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన..**




**సింగరేణి,(కారేపల్లి) సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ):** రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ అనుబంధ సంఘం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి మండలం భాగ్యనగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విద్యుత్ కోతలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల విద్యుత్ అందించాల్సిన ప్రభుత్వం గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తోందని విమర్శించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఇప్పటికే ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని, బోర్ల ద్వారా సాగు చేసుకునే రైతులకు సకాలంలో విద్యుత్ అందకపోవడంతో పంటలకు నీరు అందించలేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించి రైతులకు నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ నాయకుడు తేజ నాయక్ మాట్లాడుతూ విద్యుత్ కోతల కారణంగా రైతులతో పాటు గృహ వినియోగదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యుత్ లేకపోవడంతో ఉక్కపోత, దోమల బెడద వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో నిరంతర విద్యుత్ సరఫరా ప్రజలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కోతలను నివారించి గృహాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు రైతులకు 24 గంటల కరెంట్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ మండల నాయకులు పుల్లకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, భూక్య నాగరాజు, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల సభ్యులు గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి నరసింహారావు, రామారావు, కోడెం సీతారాములు, జోగ రవి, దోమల సుజాత, గుమ్మడి శిరీష, స్వర్ణభాకా అనసూయ, మోకాళ్ల కోటయ్య, దోమల కోటయ్య, దోమల నాగేశ్వరావు, గుమ్మడి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



- **కాంగ్రెస్ సోషల్ మీడియా నియోజకవర్గ స్థాయి సమావేశం**
- **నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**భూపాలపల్లి సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశంకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయగా..ఈ సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ మంకెన కార్తీక్, పాల్గొన్నారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలోని సోషల్ మీడియా 9 మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, గ్రామ శాఖల సోషల్ మీడియా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు స్పష్టంగా వివరించేలా సోషల్ మీడియా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు పట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు వాస్తవాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వాస్తవాలను చేరవేయడంలో సోషల్ మీడియా కీలక వేదికగా మారిందని, పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సోషల్ మీడియా కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి తోట రజిత్ నాయకులు తోట సంతోష్,ఉడుత మహేందర్, బౌతు విజయ్, పృధ్వి, నాగపురి శ్రీధర్, గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ రావు, చిట్యాల మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్, మొగుళ్లపల్లి అధ్యక్షులు ఎండి రఫీక్,రేగొండ మండల అధ్యక్షుడు పున్నం రవి, కొత్తపల్లి గోరి మండల అధ్యక్షులు సూదనబోయిన ఓం ప్రకాష్ గణపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్, దుర్గం అంజి, సమీర్, మహేష్, నాగరాజు, చిలువేరు రాజు,గ్రామ స్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తి,ఐక్యతకు ప్రతీకగా వినాయక ఉత్సవాలు

## 30 ఏళ్లుగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గణనాథుడి ప్రతిష్ఠ



**భీమదేవరపల్లి, సెప్టెంబర్15 (పీపుల్స్ డైరీ ) :** మండలంలోని ముల్కనూర్ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా వేద పండితులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య సోమవారం వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ దాత పోతుగంటి తుకారం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు శ్రీధర్, శ్రీకాంత్, రమేష్, శ్రీనివాస్, కుమార్, గణేష్, చరణ్, లల్లు, లోకేష్,శ్రీనాథ్ పాల్గొన్నారు. మూడు దశాబ్దాలుగా గ్రామంలో వినాయక ఉత్సవాలను కొనసాగిస్తూ భక్తి, ఐక్యతను చాటుతున్న వివేకానంద యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

# రబీ సీజన్ పై లైవ్ వెబ్‌కాస్ట్

## జమ్మికుంట కేవీకేలో రైతులకు ప్రత్యక్ష ప్రసారం



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో, కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లైవ్ వెబ్‌కాస్ట్ కార్యక్రమాన్ని, స్థానిక రైతులకు ఆదివారం రోజున ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో, కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు పురుష, మహిళా రైతులు ఆసక్తిగా పాల్గొని ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా, మంత్రి ప్రసంగిస్తూ, రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి వ్యవసాయంలో పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు మరియు మార్గదర్శకాలను రైతులకు వివరించారు. రబీ సీజన్‌లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే పంట వంగడాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలని, విత్తనశుద్ధిని తప్పనిసరిగా పాటించాలని మంత్రి సూచించారు. అలాగే, నేల పరీక్షల నివేదికల ఆధారంగానే సమతుల్య ఎరువులను వాడాలని, వనరులను పొదుపుగా వాడుకుంటూ, సహజ వ్యవసాయం మరియు జల సంరక్షణ పద్ధతులను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్ వంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వెబ్‌కాస్ట్ అనంతరం రైతులు ఎదుర్కొంటున్న పలు సందేహాలకు కేవీకే శాస్త్రవేత్తలు తగిన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త, హెడ్, వివిధ విభాగాల విషయ నిపుణులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


# లక్కాకులమ్మ హుండీ లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ ):** భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ లక్కాకులమ్మ అమ్మవారి హుండీ లెక్కింపును గ్రామపంచాయతీ పాలకవర్గం, దేవస్థాన జాతర కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించాలని సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, ఉపసర్పంచ్ బొడిగే శ్రీనివాస్ తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 ఏళ్ల నుండి జాతర ఉత్సవం జరిగినప్పటి నుంచి హుండీ లెక్కింపు అధికారికంగా జరగలేదని, స్థానిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లి జాతర మహోత్సవాలు మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు..

# మత సామరస్యానికి ప్రతీక

## వినాయక చవితి పోటీల్లో ముస్లిం చిన్నారి ప్రతిభ



**జమ్మికుంట, సెప్టెంబర్ 15పీపుల్స్ డైరీ.** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, కృష్ణ కాలనీలో నివాసముంటున్న యాకూబ్ అలీ బాబా - సానియా సుల్తానా దంపతుల కుమార్తె అలీజా, తన ప్రతిభతో మత సామరస్యానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచింది. స్థానిక న్యూ మిలీనియం పాఠశాలలో ఈ చిన్నారి మూడో తరగతి చదువుతోంది. వినాయక చవితి పండుగ వేడుకల్లో భాగంగా, పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన గణపతి విగ్రహాల తయారీ, ప్రదర్శన పోటీల్లో అలీజా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, గణనాథుడి ప్రతిమను రూపొందించింది. కులమతాలకు అతీతంగా, ఐక్యతా భావాన్ని చాటుతూ, అలీజా చూపించిన ఈ ఉత్సాహాన్ని, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఎంతో కొనియాడారు. సంస్కృతులు, పండుగలు మనుషులను ఏకం చేస్తాయని, మత సామరస్యానికి ఈ చిన్నారి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వినూత్న ఆలోచనతో, లౌకిక భావనతో పోటీల్లో భాగస్వామ్యమైన అలీజాను, ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించాయి. చిన్నతనం నుంచే పిల్లల్లో ఇలాంటి సౌభ్రాతృత్వాన్ని, సమైక్యతా భావాన్ని ప్రోత్సహించడం సమాజానికి ఎంతో ఆదర్శనీయమని పలువురు కొనియాడారు.

పీపుల్స్ డైరీ

వరంగల్

బుధవారం, 16 సెప్టెంబరు 2026

సంపుటి : 18, సంచిక : 182




# ప్రత్యేక పూజలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**మున్సిపల్ కార్యాలయంలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా..**



**జమ్మికుంట సెప్టెంబర్ 15పీపుల్స్ డైరీ :** జమ్మికుంట కొత్త మున్సిపల్ కార్యాలయంలో విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ఈ నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వర స్వామి వారి కృపకటాక్షాలు పట్టణ ప్రజలందరిపై ఉండాలని ప్రజలాంత అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,కొలుగూరీ కిరణ్,దుర్గా అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ను తక్కువ చేసి మాట్లాడితే ఊరుకోం..

**హమారా ప్రసాదును కఠినంగా శిక్షించాలి**



**కమలాపూర్ సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలో ఆధునిక భారతదేశ పితామహుడు భారత రాజ్యాంగ నిర్మాత ఇరవై మూడు డిగ్రీలు పొందినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కల్పిత నాయకుడు అని విష ప్రచారం చేయడం కోసం హమారా ప్రసాద్ అనేటువంటి ఒక వ్యక్తి కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని ప్రచురించి ప్రజలలో అంబేద్కర్ గొప్పతనాన్ని నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు,కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కమలాపూర్ మండల కేంద్రం లోనీ పలు రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ నగర్ కు చెందిన యువత అందరూ కలిసి కమలాపూర్ లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద హమారా ప్రసాద్ ప్రచురిస్తున్నటువంటి కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని వెంటనే రద్దుచేసి హైదరాబాదులో ఉన్నటువంటి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ హమారా ప్రసాద్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది.

# హింగే భాస్కర్ ను సత్కరించిన నాగూర్ల వెంకటేశ్వర్లు



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరి :** వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న రైతు నాయకుడు హింగే భాస్కర్ను తెలంగాణ ఫర్టిలైజర్ అండ్ సీడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగూర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వాటి పరిష్కారం కోసం హింగే భాస్కర్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలుస్తూ, వారి హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న భాస్కర్కు స్వర్ణ నంది పురస్కారం లభించడం అభినందనీయమన్నారు.రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసే వారికి ఇలాంటి పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. భవిష్యత్లోనూ రైతుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం హింగే భాస్కర్ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయుల ఉద్యోగ, పెన్షనర్ల, సమస్యలు వెటనే పరిష్కరించాలి

**డి టీ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి**




**వీణవంక సెప్టెంబర్ 16(పీపుల్స్ డైరీ) :** మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు ఎక్కడివక్కడే పెండింగ్లో ఉన్నాయని. ఇదిగో అదిగో అంటు దాట వేసే దోరణిలో ఉందంటూ జిల్లా అధ్యక్షులు అవాళ నరహరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యలపై స్పందించాలని,పి ఆర్ సి నీ 45 శాతం ఫిట్మెంటును ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏభుషి శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సలర్ సదానందం,జిల్లా కౌన్సలర్, జిల్లా ఆడిట్ కమిటీ జిల్లా కమిటీ మేకమల్ల శ్రీనివాస్ సభ్యులు గూటం ఉమారెడ్డి జిల్లా బాధ్యులు, సంపత్ రెడ్డి, మండల బాధ్యులు కనకం శ్రీనివాస్, చీటి వెంకట నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కాదు పైసల పాలన..ఇందిరమ్మ ఇళ్లకు 'రూ.40 వేల' దందా?

- ప్రొసీడింగ్ కావాలంటే రూ.40 వేలు ఇవ్వాల్సిందేనా?
- ముందుగా రూ.15 వేలు.. ప్రొసీడింగ్ తర్వాత మరో రూ.25 వేలు
- కోరపల్లిలో సుమారు 45 ఇళ్ల మంజూరు.. లబ్ధిదారుల నుంచి డబ్బుల డిమాండ్పై ఆరోపణలు
- ఆరోపణలపై సమగ్ర విచారణకు స్థానికుల డిమాండ్

**జమ్మికుంట, సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ :** పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అక్రమ వసూళ్ల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్లు పొందాలంటే లబ్ధిదారులు డబ్బులు చెల్లించాల్సిందేనంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో లబ్ధిదారుడి నుంచి రూ.40 వేల చొప్పున డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో తీవ్ర చర్చకు దారితీశాయి.

## సుమారు 45 ఇళ్ల మంజూరు

కోరపల్లి గ్రామంలో సుమారు 45 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు సమాచారం. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే మంజూరు అనంతరం ప్రొసీడింగ్లు పొందే సమయంలో డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైంది.

## ముందుగా రూ.15 వేలు.. తర్వాత రూ.25 వేలు?



కోరపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ఓ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి మధ్య సంభాషణ జరిగినట్లు జరిగినట్టు ఆడియో వైరల్ అవుతుంది సంభాషణ పై సంబంధించి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రొసీడింగ్ కోసం మొత్తం రూ.40 వేలు చెల్లించాల్సి ఉంటుందని, అందులో ముందుగా రూ.15 వేలు అడ్వాన్స్గా, ప్రొసీడింగ్ వచ్చిన అనంతరం మరో రూ.25 వేలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పినట్లు సంబంధిత లబ్ధిదారుడు ఆరోపిస్తున్నాడు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి నిజానిజాలు అధికారిక విచారణలోనే తేలాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల వివరణ, సంబంధిత అధికారుల స్పందన వెలువడాల్సి ఉంది.

## 'ప్రొసీడింగ్ ఖర్చు' పేరుతో వసూళ్లా?

ప్రభుత్వ సంక్షేమ పథకంలో భాగంగా పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్న సమయంలో 'ప్రొసీడింగ్ ఖర్చు' పేరుతో డబ్బులు ఎందుకు అడుగుతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన ప్రక్రియలో లబ్ధిదారుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయడానికి ఎవరికైనా అధికారం ఉందా? ఒకవేళ డబ్బులు అడిగితే అవి ఏ నిబంధనల ప్రకారం తీసుకుంటున్నారు? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

## పేదల ఇళ్లపై వసూళ్ల ఆరోపణలు ఎందుకు?

ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సొంత ఇంటిని సమకూర్చడం. ఇప్పటికే ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలపై అదనపు భారం పడేలా డబ్బుల డిమాండ్ జరిగిందనే ఆరోపణలు నిజమైతే ఇది తీవ్రమైన అంశంగా మారే అవకాశం ఉంది.ఇల్లు మంజూరైందనే ఆనందం కన్నా.. ప్రొసీడింగ్ కోసం డబ్బులు ఎక్కడి నుంచి తీసుకురావాలనే ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొంటే ప్రభుత్వ పథకం అసలు ఉద్దేశమే దెబ్బతింటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## అధికారులు దృష్టి సారించాలి

కోరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, ప్రొసీడింగ్ల జారీ తదితర అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా ఒక్కో లబ్ధిదారుడి నుంచి రూ.40 వేల చొప్పున డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు నేరుగా లబ్ధిదారులను సంప్రదించి వివరాలు సేకరించాలని, అవసరమైతే వారి వాంగ్మూలాలను నమోదు చేయాలని కోరుతున్నారు.

## నిజమైతే కఠిన చర్యలు తీసుకోవాలి

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ల కోసం డబ్బులు డిమాండ్ చేసినట్లు విచారణలో రుజువైతే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో ఆరోపణలు నిరాధారమైతే సంబంధిత అధికారులు స్పష్టమైన ప్రకటన ద్వారా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చే సంక్షేమ పథకం అక్రమ వసూళ్లకు, మధ్యవర్తిత్వానికి లేదా రాజకీయ ఒత్తిళ్లకు వేదికగా మారకుండా పారదర్శకంగా అమలు చేయాలని కోరపల్లి గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,

**భూపాలపల్లి సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , మాట్లాడు తూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే మ హాగణపతి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసం తోషాలు, శాంతి వెల్లివిరియాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజల్లో ఉన్న సోదరభావం, ఐక్యత, పరస్పర సహకారం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నా యని అన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు, య-ువత పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకుం టున్నారని అభినందిం చారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జన శోభాయాత్ర పూ-ర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరిం చాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను



ప్రశాంతం గా, సురక్షితంగా నిర్వహించుకోవాలని ఎస్పీ, ప్రజలను కోరారు. ఈ పూజా కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్ కుమార్, కాశీరాంతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల భద్రతే షీ టీం లక్ష్యం...సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**భూపాలపల్లి సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ..** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేజీబీవీ, కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మహిళలు, బాలికల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భ ంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచు కోరాదని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలను అపరి చితులతో పంచుకోవద్దని సూచించారు. అపరిచి తుల ఫోన్ కాల్స్కు స్పందిస్తూ వ్యక్తిగత సమాచారం వెల్లడించవద్దని, వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎదుర్కొనే వేధింపుల్లో పరిచయస్తుల ప్రమేయం కూడా ఉంటుందని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉ ంచుతామని తెలిపారు. విద్యార్థినులు ప్రయాణ సమయంలో టి-సేఫ్ యాప్ ను వినియోగించడం ద్వారా తమ ప్రయాణాన్ని మరింత సురక్షితంగా చేసుకోవచ్చని, అనుమానాస్పద లింకులు, క్యూ ఆర్ కోడ్లు, ఏ పి కే ఫైల్లను క్లిక్ చేయకుండా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలికలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే షీ టీం: 8712658162, అత్యవసర పరిస్థితుల్లో 112కు, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే గుడ్ టచ్--బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళలు మరియు బాలల రక్షణ చట్టాలు తదితర అంశాలపై నిజ జీవిత సంఘటనలను ఉదాహరణలుగా వివరిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# బాల కార్మిక లేని సమాజ నిర్మాణానికి అందరం పాటు పడదాం

- 16 ఏళ్ల లోపు పిల్లలకు సెల్ ఫోన్ ను నిషేధం చేస్తూ శాసనసభలో చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకున్న
- వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక

**సైదాపూర్ సెప్టెంబర్ 15 ( పీపుల్స్ డైరీ) :** ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న చిన్నారి విద్యార్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు బాల కార్మిక లేని సమాజ నిర్మాణానికి అందరం పాటు ఆయన పిలుపునిచ్చారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దామని అన్నారు బాల్యవివాలు నిర్మూలనకు కంకణ బద్దులు అవుదామని ఆయన అన్నారు 16 ఏళ్ల లోపు పిల్లలకు సెల్ ఫోన్ నిషేధం చేయాలని రాష్ట్ర శాసనసభలో చట్టాన్ని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డిని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర కమిటీ నుండి విజ్ఞప్తి చేస్తున్నట్టు ఆయన తెలిపారు బాలల హక్కులు పకడిబందీగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు బాలల చే ఎవరైనా పని చేసినట్లయితే టోలి ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని వారు తెలిపారు బాల్యం చాలా గొప్పదని



అన్నారు విద్య ద్వారానే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అందరం కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు బాలల హక్కుల ప్రజావేదిక గత రెండు దశాబ్దాలుగా బాలల హక్కుల కోసం ఎంత గాను రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు సెప్టెంబర్ 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా మా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో 16 ఏళ్లలో పిల్లలకు సెల్ ఫోను సామాజిక మధ్యమాలు నిషేదించాలని రాష్ట్ర శాసనసభలో చట్టం చేయాలని కోరుతూ అన్ని జిల్లా కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు దానితోపాటు బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు బాల కార్మిక లేని సమాజం కోసం అన్ని వర్గాల ప్రజలు ముందడుగు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బాల కార్మికులు లేని సమాజం ఏర్పాడాలంటే ముందు బాలకార్మిక వ్యవస్థ నియంత్రణ జరగాలన్నారు. కానీ దురదృష్ట వసాత్తు ఈసంఖ్య పెరుగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దానికోసం విద్యా హక్కు చట్టాన్ని ను పూర్తి స్థాయి లో అమలు చేసినప్పుడే అని ఈవ్యవస్థను నిర్మూలించడానికి ఆస్కారం వుంటుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్ములనకు అన్నిప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని ముఖ్యంగా ప్రజలు , స్వచ్ఛంద సంస్థ లు ముందుకి రావాలన్నారు. అలాంటి వారిని గుర్తించి వసతి గృహాల్లో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అందుకు బాధ్యతగా ప్రతి పౌరుడు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం కంకణ బదులు కావాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాల్య వివాహ నిర్మూలన కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం కాబట్టి వసతి గృహాలను విద్యార్థులకు దుప్పట్లు దోమతెరలు ప్రత్యేకమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

## బీజేపీ రాష్ట్ర ప్రతినిధి చాడ శ్రీనివాస్‌రెడ్డి

**హుస్నాబాద్. టౌన్ : (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 17 ;** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ప్రతినిధి చాడ శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని వీఎల్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన సెప్టెంబర్ 17 చారిత్రక రోజని అన్నారు. ఈ రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడానికి కారణాలను ప్రజలకు వివరించాలని కోరారు. తెలంగాణ కోసం పోరాడిన వేలాది మంది త్యాగాలను గుర్తించాలని, వారి కుటుంబాలను సత్కరించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విమోచన పోరాట చరిత్రపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించాలని, తెలంగాణ విమోచన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వరకు ప్రజల పక్షాన బీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం



వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్, రాష్ట్ర నాయకురాలు లక్కిరెడ్డి తిరుమల, తోట స్వరూప పాల్గొన్నారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, బెందెవరపల్లి, ఎల్కతుర్తి మండలాల బీజేపీ అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్‌రెడ్డి, జాలిగం రమేష్, పోలోజు సంతోష్, శ్రీరామోజు శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెల్దండి రాజేంద్రప్రసాద్, రాయికంటి చందు, లకావత్ శారద, పిల్లి నర్సయ్య, కుడితాడి చిరంజీవి, పల్లెపాటి మధుకర్, అచ్చ రవీందర్ పాల్గొన్నారు. మండల, జిల్లా ప్రధాన కార్యదర్శులు, పార్టీ, మోర్చాల బాధ్యులు తోట సమ్మయ్య, జెల్ల మల్లేశం, తక్కళ్లపల్లి సంపత్‌రావు, కంచర్ల శంకరయ్య, దొడ్డి శ్రీనివాస్, గొల్లపల్లి వీరాచారి, పొన్నం శ్రీనివాస్, తగురం లక్ష్మణ్, కాయిత అరుణ్‌రెడ్డి, బైరి అరుణ్, తడిసిన రమేష్, మడక రవికుమార్, పెర్యాల సాగర్‌రావు, దొంగల రాణాప్రతాప్, అయ్యావుల రాజు, బుద్ధర్తి మహేందర్, పెరమండ్ల భరద్వాజ్, చిదిరాల వెంకటేష్, నాగు అజయ్, ఎర్రోజు సాయి, భూశంకర్, ఎర్రవెల్లి ప్రశాంత్, నందకుమార్, బోగ మహేష్కర్, మురళీధర్, మళ్ళెం ప్రశాంత్, గౌరవేని మనెమ్మ, తిరుపతి, నారోజు నరేష్, గుతాగడ్డపు బాలరాజు, లావుడియా రాజన్ నాయక్, బత్తుల శ్రీనివాస్, కందే శంకర్, గుండాల ప్రశాంత్, సొల్లు రజినీకాంత్, బొల్లి సుధాకర్, ఇటికాల కుమారస్వామి, వంగ శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మగాని ఈశ్వర్, సలేంద్ర తిరుపతి, గంగూల కుమార్, బొల్లంపల్లి శ్యామ్, గుండు సారయ్య, లక్కిరెడ్డి మల్లారెడ్డి, గుండెల్లి సదానందం, దొంగల వేణు, దొంత కరుణాకర్, మాటూరి విద్యాసాగర్, హింగే దేవరావు, సుఖినే సుధాకర్, అందవేని రాములు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది: రఘునందన్ రావు

- **లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు**
- **అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ**
- **కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు**

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే



బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

# నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు: కేటీఆర్

- **సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్**
- **పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్**
- **రేవంత్ పాలనతో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని మండిపాటు**

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో





ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# భాగ్యనగరంలో తగ్గిన రియల్ జోరు... నిలబెడుతున్న ఐటీ, జీసీసీలు

- **హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధిలో మందగమనం**
- **నివాస గృహాల అమ్మకాలు తగ్గినా నిలకడగా ఉన్న ధరలు**
- **రికార్డు స్థాయిలో ఆఫీస్ స్పేస్ లీజింగ్, జీసీసీలదే కీలక పాత్ర**
- **రియల్టీకి అండగా నిలుస్తున్న ఐటీ ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు**
- **అందుబాటు ధరలు సవాల్‌గా మారుతున్నాయని నిపుణుల విశ్లేషణ**

కొన్నేళ్లుగా అనూహ్యమైన వృద్ధిని నమోదు చేసిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు కాస్త నెమ్మదించింది. నివాస గృహాల విక్రయాలు మందగించినప్పటికీ, రికార్డు స్థాయిలో ఆఫీస్ స్పేస్ లీజింగ్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) విస్తరణతో ఉద్యోగాల ఆధారిత డిమాండ్ బలంగా ఉంది. దీంతో రియల్టీ రంగం కుప్పకూలిపోయే ప్రమాదం ఏమీ లేదని, కాస్త జాగ్రత్తపడే దశలోకి ప్రవేశించిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, 2026 ప్రథమార్థంలో హైదరాబాద్‌లో 19,249 నివాస గృహాల అమ్మకాలు జరిగాయి. ఇది గతేడాదితో పోలిస్తే కేవలం ఒకశాతం మాత్రమే అధికం. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం 2 శాతం తగ్గి 20,466 యూనిట్లుగా నమోదైంది. అయితే, ఇళ్ల సగటు ధరలు మాత్రం 7 శాతం



పెరిగి చదరపు అడుగుకు రూ. 8,258కి చేరాయి. అమ్ముడుకాని ఇళ్ల సంఖ్య 3 శాతం పెరిగి 56,095 యూనిట్లకు చేరింది. గచ్చిబౌలి, కొండాపూర్, కోకాపేట, నియోపోలిస్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాలు ఇప్పటికీ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అయితే, క్రెడాయ్ హైదరాబాద్-క్రిమ్యాట్రిక్స్ నివేదికలో భిన్నమైన గణాంకాలు వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం, ఈ ఏడాది ప్రథమార్థంలో అమ్మకాలు 13 శాతం తగ్గి 26,068 యూనిట్లుగా నమోదయ్యాయి. నివాస గృహాల మార్కెట్ మిశ్రమంగా ఉన్నప్పటికీ, వాణిజ్య సముదాయాల మార్కెట్ మాత్రం దూసుకుపోతోంది. 2026 ప్రథమార్థంలో ఆఫీస్ స్పేస్ లావాదేవీలు 29 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 7.5 మిలియన్ చదరపు అడుగులకు చేరాయి. ఇందులో జీసీసీల వాటానే 45 శాతం (3.4 మిలియన్ చదరపు అడుగులు) ఉండటం గమనార్హం. ప్రస్తుతం నగరంలో 515కు పైగా జీసీసీలు ఉండగా, వీటిలో 3 లక్షల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. రాబోయే 3-5 ఏళ్లలో జీసీసీల ద్వారా మరో 8-12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ ఏర్పడవచ్చని అనరాక్ రీసెర్చ్ అంచనా వేసింది. "జీసీసీల విస్తరణ నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్‌ను గణనీయంగా పెంచుతోంది" అని అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పురి తెలిపారు. మరోవైపు, ప్రతిపాదిత మెట్రో ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు కూడా రియల్టీ అంచనాలను ప్రభావితం చేస్తున్నాయి. అయితే, పెరుగుతున్న ధరల వల్ల అందుబాటు ధరల్లో ఇళ్లు దొరకడం సవాలుగా మారుతోంది. డెవలపర్లు ఎక్కువగా ప్రీమియం ప్రాజెక్టులపై దృష్టి పెడుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక పరిణితి చెందిన దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఉద్యోగ కల్పన, మౌలిక సదుపాయాలు, అందుబాటు ధర వంటి అంశాలే భవిష్యత్తులో ఈ రంగం వృద్ధిని నిర్దేశించనున్నాయని స్పష్టమవుతోంది.

# అభివృద్ధిపై విమర్శలు సరికాదు...

## లావుడియా బిక్యానాయక్-హుస్నాబాద్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు



**హుస్నాబాద్. టౌన్ : (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 14 :** హుస్నాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు విమర్శలు చేస్తున్నారని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భిక్య నాయక్ అన్నారు. పదేళ్ల గత ప్రభుత్వ హయాంలో బస్టాండ్‌లోకి వర్షపు నీరు చేరిన సందర్భాలున్నా యని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నీరు చేరడాన్ని రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్‌కు కేంద్రం ద్వారా మంజూరైన నిధులు, చేపట్టిన పనుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని నాయకులను కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఇంజినీరింగ్ కళాశాల, ఏటీసీ కళాశాల, 250 పడకల ఆసుపత్రి, చెరువుల సుందరీకరణ, గ్లాస్ బ్రిడ్జి, గిరిజన తండాల్లో సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. హుస్నాబాద్ ప్రధాన రహదారిపై వరదనీటి సమస్య పరిష్కారానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి నాగారం రోడ్డు మీదుగా నీటిని మళ్లించే పనులకు టెండర్ ఖరారైందన్నారు. బంజారా భవన్‌కు సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామని, భవన్ పూర్తికి మంత్రి చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. అభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు భిక్య నాయక్ తెలిపారు.

# ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు



**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 15(పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని చింతోళ్లగుంపుకు గ్రామానికి చెందిన గొగ్గెల సతీష్ వినాయక చవితి సందర్భంగా వినాయకుడి మండపం కొరకు పెద్ద వెంకటాపురం వైపు అడవిలో కర్రలు తీసుకుని రావడానికి ట్రాక్టర్ తీసుకెళ్తుండగా లక్ష్మీపురం గ్రామంలో రెండు కుక్కలు కరుచుకుంట ట్రాక్టర్ కిందపడి ఓ కుక్క చనిపోవడంతో ఆ గ్రామానికి చెందిన పూనెం లక్ష్మయ్య, పూనెం బక్కయ్య, పూనెం సురేష్ లు కలిసి సతీష్ పై కర్రలతో దాడి చేశారు. బాధితుడు సతీష్ ఫిర్యాదు మేరకు ఎస్సై సోమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేడు సాయుధ పోరాట వారోత్సవాలు

## హాజరుకానున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు



**భూపాలపల్లి : సెప్టెంబర్ 15 పీపుల్స్ డైరీ...** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం నేడు ఉదయం 9 గంటలకు కొమరయ్య భవన్ నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బారీ ర్యాలీ,ప్రదర్శనతో పాటు బస్టాండ్ వద్ద సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ ఆవరణంలో ఉన్న అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. కావున సిపిఐ, ఏఐటీయూసీ ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.

# నల్గొండ జిల్లాలో విషాద ఘటన

## వినాయక చవితి పూజ చేస్తూ పూజారి హఠాన్మరణం

## ముందుగా ఎక్కడ పూజ చేయాలనే దానిపై స్థానికులతో వాగ్వాదం

వినాయక చవితి వేడుకలు జరుగుతున్న వేళ నల్గొండ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గణపతి పూజ నిర్వహిస్తున్న ఓ పూజారి ఆకస్మికంగా మృతిచెందాడు. పూజ చేసే విషయంలో స్థానికులతో జరిగిన వాగ్వాదం ఈ ఘటనకు దారితీసిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన తిరుమలగిరి సాగర్ మండలం చింతలపాలెం గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే, నాగార్జున సాగర్‌కు చెందిన ఉప్పల దత్తు ప్రసాద్ అనే పూజారి వినాయక చవితి సందర్భంగా చింతలపాలెంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన గుండాల రవి, పున్నయ్య అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికి వచ్చారు. ముందుగా తమ మండపంలో పూజ చేయాలని పట్టుబట్టడంతో పూజారి దత్తు ప్రసాద్‌తో వారికి వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని పూజారికి నచ్చజెప్పి, గుండాల రవికి చెందిన మండపం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజ పూర్తి చేసిన కొద్దిసేపటికే దత్తు ప్రసాద్ అకస్మాత్తుగా స్పృహతప్పి కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను సాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పండుగ రోజున జరిగిన ఈ దురదృష్టకర సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూజారి మృతికి కచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలనున్నాయి.

## అల్లు అర్జున్ మామపై గచ్చిబౌలిలో కేసు నమోదు


**నానక్‌రామ్‌గూడ భూ వివాదంపై గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు**




ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డిపై హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నగరంలోని ఐటీ కారిడార్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో గల ఒక భూవివాదానికి సంబంధించి ఆయనపై క్రిమినల్ ఫిర్యాదు దాఖలైంది. నానక్‌రామ్‌గూడలోని 'మంత్రి కాస్మోస్' ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. చంద్రశేఖర్ రెడ్డి మరికొందరితో కలిసి తమ భవన ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశించారని వారు ఆరోపించారు. గేట్ల తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడటమే కాకుండా, అడ్డుకోబోయిన సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, ఫొటోలను ఒక పెన్ డ్రైవ్‌లో నిక్షిప్తం చేసి, గచ్చిబౌలి పోలీసులకు సాక్ష్యంగా అందజేశారు. చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఆయన అనుచరులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ ఫిర్యాదు ప్రతులను తెలంగాణ డీజీపీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, మాదాపూర్ డీసీపీ, గచ్చిబౌలి ఏసీపీలకు సైతం పంపారు. ఐటీ కారిడార్‌లోని తమ ఉద్యోగులకు, నివాసితులకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం.. నిందితులను అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు

**ఏడేళ్లలోపు శిక్ష వర్తించే కేసులపై పోలీసులను నిలదీసిన కోర్టు**



ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమం తర్వాత ఈ వివాదం మొదలైంది. నిరసన జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం.. నిందితుల అరెస్టుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తదుపరి చర్యలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించింది.

## నా ఆరోపణలు అబద్ధమైతే..!: మంత్రికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే సవాల్

**హైదర్ నగర్ భూముల విషయంలో సభను తప్పుదోవ పట్టించారని ఆరోపణ**



తెలంగాణ శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. మంత్రి సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించిన ఆయన, తాను చెబుతున్నది అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన సవాల్ విసిరారు. నేడు హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, హైదర్ నగర్‌లోని సర్వే నంబర్లు 145, 163 భూముల విషయంలో మంత్రి వాస్తవాలను మరుగుపరిచారని విమర్శించారు. మంత్రి పేర్కొన్నట్లుగా ఆ భూములపై ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్లు నిలిచిపోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏడాది పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ యథాతథంగా కొనసాగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై 22ఏ సెక్షన్ కింద సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తనకు మాట్లాడే అవకాశం కల్పిస్తే, 22ఏకు సంబంధించిన పూర్తి ఆధారాలను సభ ముందు ఉంచి తన వాదనను నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, "నేను చెప్పేది అబద్ధమని తేలితే, రాజకీయ సన్యాసం తీసుకుంటాను" అని ఆయన పునరుద్ఘాటించారు.

## నార్నూర్, గాదిగూడ మండలాల అభివృద్ధికి కృషి చేయండి

**ఆదిలాబాద్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలోని నార్నూర్, గాదిగూడ మండలాల అభివృద్ధికి మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ఆమె ఈరోజు నార్నూర్ మండలంలోని జామాడ, బలాన్‌పూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. మండలాల్లోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. 'భూ భారతి' కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు కోవ లక్ష్మి భూ హక్కు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి మాట్లాడుతూ... నార్నూర్, గాదిగూడ మండలాల్లో నెలకొన్న ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెస్రం చందుర్ షావ్, తహసీల్దార్ జాడి రాజాలింగం, డీఎల్‌పీఓ ప్రభాకర్, ఎంపీడీవో పుల్లారావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ఆకాశ్, సీడీపీఓ శారద, ఎంఈఓ మనోహర్ తదితరులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి లొంగుబాటు

- నిజామాబాద్ సీపీ ముందు లొంగిపోయిన నక్కా సుశీల
- తెలంగాణలో మావోయిస్టులు పూర్తిగా దెబ్బతిన్నారన్న పోలీసు అధికారులు
- మరో ముగ్గురు తెలంగాణ నేతలే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి



దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదంలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకురాలు, డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి (అలియాస్ లత/లలిత/రేలా/జ్యోతి) లొంగిపోయారు. నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఎదుట ఆమె మంగళవారం అధికారికంగా లొంగిపోయారు. సుశీల సరెండర్‌తో మావోయిస్టుల పునర్నిర్మాణ సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఇది రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద పతనానికి ముగింపు దశగా నిలిచిందని పోలీసులు అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో 2026 సంవత్సరం తెలంగాణ పోలీసు శాఖ పోరాటంలో ఒక కీలక మలుపుగా మారింది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ), గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో సాగించిన వ్యూహాత్మక చర్యల వల్ల ఈ ఏడాది ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో మొత్తం 266 మంది అజ్ఞాత మావోలు హింసామార్గాన్ని వీడి లొంగిపోయారు. ఈ ఏడాది లొంగిపోయిన వారిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరితో పాటు 94 మంది ఏరియా కమిటీ సభ్యులు, 131 మంది సాధారణ మావోయిస్టులు లొంగిపోవడంతో పార్టీ నెట్‌వర్క్ అగ్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పూర్తిగా ఛిన్నాభిన్నమైందని వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణకు చెంది బయటి రాష్ట్రాల్లో పనిచేస్తున్న ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు (గణపతి), జడె రత్నబాయి (సుజాత), వార్త శేఖర్ (మంగు) అనే ముగ్గురు నేతలు మాత్రమే అజ్ఞాతంలో మిగిలారని పోలీసులు ధ్రువీకరించారు. సుశీల రాణి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ పూర్తిగా బలహీన పడిందని... అజ్ఞాతంలో ఉన్న మిగిలిన వారందరూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న లొంగుబాటు, పునరావాస విధానాన్ని ఉపయోగించుకుని సాధారణ జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## సైఫాబాద్ ఘటనపై కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కౌంటర్

- కేటీఆర్ కంటే తాము ఘాటుగా తిట్టగలమన్న వెంకట్
- తమ తల్లిదండ్రులు సంస్కారం నేర్పించారని వ్యాఖ్య
- తాతా మధు వాడిన భాషనే కేటీఆర్ పీఏ, పీఆర్వోలు పోలీసులపై వాడారని మండిపాటు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన పీఏ, పీఆర్వోల ప్రవర్తనపై తెలంగాణ ప్రభుత్వ విప్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రతిపక్షంలో ఉన్నామనే నిరాశతో బీఆర్ఎస్ నేతలు మీడియా దృష్టిని ఆకర్షించేందుకే నాటకాలాడుతున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్ కంటే ఘాటుగా తిట్టడం తమకు వచ్చని, అయితే తమ తల్లిదండ్రులు విజ్ఞత, సంస్కారం నేర్పించారని పేర్కొన్నారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వోలపై ఎలాంటి దాడి జరగలేదని ఉన్నతాధికారులు ఇప్పటికే తేల్చిచెప్పారని, గణేశ్ మండపం డీజే అనుమతి కోసం వచ్చిన కొందరు యువకుల సమక్షంలో కేటీఆర్ సిబ్బంది అనవసరంగా రాద్ధాంతం చేశారని మండిపడ్డారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వాడిన అనుచిత భాషనే కేటీఆర్ పీఏ, పీఆర్వోలు కూడా పోలీసులపై ఉపయోగించారని, ఇది కేటీఆర్ అహంకారపూరిత వైఖరికి నిదర్శనమని విమర్శించారు. బీఆర్ఎస్ తీరు వల్ల ఒక సామాజిక వర్గానికి చెడ్డపేరు వస్తోందని, తెలంగాణ సమాజానికి, దళితులకు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన పక్కటెముకలు విరిగినా ఏనాడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని వెంకట్ అన్నారు. కేటీఆర్ సిబ్బంది ప్రవర్తన మార్చుకోకపోతే పోలీసులు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.. కాంగ్రెస్ ఓటమి ఖాయం:కవిత

- ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- 630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ
- పీఆర్సీ, డీఏలపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపణ




ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

## కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే.. కానీ,: మహేశ గౌడ్ కీలక వ్యాఖ్యలు

- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి
- పార్టీ హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టీకరణ
- సీఎం రేవంత్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని వ్యాఖ్య
- ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి
- పార్టీ సమస్యలను అంతర్గత వేదికల్లోనే చర్చించాలని సూచన



కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. "పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

## తెలంగాణ మరో బంగ్లాదేశ్ కాబోతోంది..

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసిపోయి.. తెలంగాణ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అసెంబ్లీలో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం, కాంగ్రెస్‌లో సీఎం పదవిపై నెలకొన్న పోటీ వంటి అంశాలపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ మొదలైందని కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ ఆరోపించారు. అసెంబ్లీలో ఆయా నేతలు వ్యవహరిస్తున్న తీరును గమనిస్తే ఈ పోటీ స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం సక్రమంగా పనిచేయడం లేదని విమర్శించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక అర్హతను కోల్పోయాయని బండి సంజయ్ విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలు డ్రామా ఆర్టిస్టుల్లా వ్యవహరిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఆడించే స్థాయికి చేరిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై బీఆర్ఎస్ అసెంబ్లీలో ఎందుకు గట్టిగా నిలదీయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీల వైఖరి కారణంగా ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
బుధవారం, 16 సెప్టెంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 182




## 900 మట్టి గణపతి విగ్రహాల ఉచిత వితరణ

**మట్టెవాడ, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ):** పర్యావరణ పరిరక్షణ, రోటరీ పబ్లిక్ ఇమేజ్ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతి విగ్రహాల ఉచిత వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 6:30 గంటలకు వరంగల్ నగరంలోని మూడు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి మొత్తం రూ.25,000 విలువైన 900 మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వితరణ కార్యక్రమం ఖమ్మం రోడ్ ఏఆర్.సి కమ్యూనిటీ సెంటర్, స్టేషన్ రోడ్ కపిల్ షూ మార్ట్ ముందు, జెపిఎన్ రోడ్ పెట్రోల్ బంక్ ముందు నిర్వహించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం, రసాయనాలతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులకు కలిగే కాలుష్యాన్ని నివారించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని రోటరీ క్లబ్ అధ్యక్షులు అనంతుల కుమారస్వామి తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా అసిస్టెంట్ గవర్నర్ షారు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమ చైర్మన్‌గా ముసుకు భాస్కర్ రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో కార్యదర్శి చందా రఘువీర్, కోశాధికారి చెరుకు రాజేందర్ రెడ్డి, ఎల్లంకి రాజయ్య, శివ్వ వెంకటేశ్వరరావు, గుండా ముక్తేశ్వరరావు, డాక్టర్ హరి రమాదేవి, మామిడాల సుధాకర్, రామగిరి రవీందర్, సంద్రు శ్రీకాంత్, తోట వెంకట నాగరాజు, దీకొండ నరసింహారావు, కొండూరు శివప్రసాద్, మామిడాల రమేష్ బాబు, గంగిశెట్టి పూర్ణచందర్, జల్లిపల్లి మురళీధర చారి, గంటా వేణుగోపాల్, కల్వ శ్రీధర్, కంది క్రాంతికుమార్, కోదాటి వెంగళరావు, త్రిలోక్ నారాయణ, బత్తుల భాస్కర్, కుల్లా ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవ ఉత్సవాల పోస్టర్ విడుదల




**మట్టెవాడ, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ వార్షికోత్సవ వేడుకలు వరంగల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా సమితి తెలిపింది. మంగళవారం హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న లక్నోలో ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి విద్యా హక్కుల పోరాటం వరకు 90 ఏళ్లుగా విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తున్న ఏకైక విప్లవ విద్యార్థి సంస్థ. "చదువు - పోరాటం" నినాదంతో శాంతి, పురోగతి, శాస్త్రీయ సోషలిజం లక్ష్యాలతో పని చేస్తున్నదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్య 2020 వల్ల విద్య మరింత వ్యాపారంగా మారుతున్నది. దీనికి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. విద్యా బడ్జెట్‌ను జీడీపీ లో 10% కి పెంచాలి, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి, కాకతీయ యూనివర్సిటీతో సహా అన్ని యూనివ ర్సిటీలలో హాస్టల్ సౌకర్యాలు మెరుగుపరచాలి, ఖాళీగా ఉన్న 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి విద్యార్థులకు ఉపాధి కల్పించాలని శరత్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్.హరీష్, అభిప్రసాద్, వివేక్, వెనీష్, అరవింద్, హరీష్ పాల్గొన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ అవగాహన



**గీసుకొండ, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** గీసుగొండ మండల పరిధిలోని కొనాయమాకుల రైతువేదికలో "జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్" ఎన్.ఎం.ఎన్.ఎస్ 2026-27) కింద ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతారం గ్రామ సర్పంచ్ తాటికాయల సతీష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి, ఐఏఎస్ రైతులకు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రైతులకు కిట్లు, భూసార పరీక్ష కార్డుల పంపిణీ చేశారు. గీసుగొండ మండలంలో ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయ మిషన్ ఎన్.ఎం.ఎన్.ఎఫ్ పథకాన్ని అనంతారం గ్రామంలో అమల్లోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు."భూసారాన్ని రక్షించుకుందాం - భవిష్యత్తును కాపాడుకుందాం" అనే అంశంపై జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పీజే టి ఏ యు శాస్త్రవేత్తలు మరియు నిపుణులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ కిట్లను సర్పంచ్ టి. సతీష్ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మానస, విశ్వనాథపురం క్లస్టర్ ఏఈఓ పాలకుర్తి అఖిల, గీసుగొండ క్లస్టర్ ఏఈఓ బల్లు భరత్, హెచ్ ఈ ఓ వేణు కుమార్, కృషిసఖీలు గాదం సుమలత, సయింపు హైమావతిలతో పాటు ప్రకృతి వ్యవసాయం కోసం ఎంపిక చేయబడిన క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ మార్త రమేష్ పుట్టినరోజు వేడుకలు



**గీసుకొండ, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేష్ పుట్టినరోజు వేడుకలను వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎల్కుర్తి గ్రామంలో అభిమానులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు ప్రత్యేకంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో జన్మించి, తన కష్టపడే తత్వంతో అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నత స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. వైద్య రంగంలో సేవలు అందిస్తూ అందరి మనసుల్లో స్థానం సంపాదించుకున్న డాక్టర్ రమేష్ ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకాంబ కమలాకర్, రఘుపతి రెడ్డి, నాగరాణి, తిరుపతి,విజయ్, నరేష్,కమలాకర్, బాలరాజు, రాజేశ్వరరావు, జగన్ మోహన్ రెడ్డి, యువరాజు,రామారావు, శంకర్రావు,గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే!

### చరిత్రను వక్రీకరించి జాతీయవాదుల త్యాగాలను మరుగునపెట్టే కుట్రలను బీజేపీ సహించదు

### బీజేపీ నాయకులు గంట రవి, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు



**మట్టెవాడ, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ):** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మరుపురాని, మరుగున పరచలేని చారిత్రక ఘట్టమని, ఆరోజు నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని "తెలంగాణ విమోచన దినోత్సవం"గా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు సూచనలతో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన వరంగల్ చౌరస్తా కె.కన్వెన్షన్ హాలులో నిర్వహించిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంట రవి, ఎర్రబెల్లి ప్రదీప్ రావులు మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి, అంతిమ లక్ష్యాలు వేర్వేరని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17ను 'విలీన దినం', 'ప్రజా పాలన దినం' అంటూ పేర్లు మార్చడం ద్వారా చరిత్రలోని అసలు భావాన్ని పలుచన చేయలేరు. పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదు. తెలంగాణ ప్రజల రక్తంతో రాసిన చరిత్రను ఏ రాజకీయ పార్టీకి నచ్చినట్లు మార్చే హక్కు లేదు" అని వారు అన్నారు. ఓటు బ్యాంకు కోసం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలని వారు హితవు పలికారు. సెప్టెంబర్ 17, 1948తో నిజాం పాలన అంతమైంది. కానీ కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఆ తరువాత కూడా కొనసాగింది. అంటే ఈ రెండు చారిత్రక పరిణామాలను ఒకే ఉద్యమంగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసం?" అని గంట, ఎర్రబెల్లి ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మొత్తం చరిత్రను తెలుసుకోవాలి. నిజాన్ని చెప్పడానికి ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని వారన్నారు. పరకాల, భైరాన్‌పల్లి వంటి వీరగాథలు పాఠ్యాంశాల్లో ఉండాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణ విమోచన చరిత్ర ఎవరి సొత్తూ కాదు. అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ చరిత్ర. సెప్టెంబర్ 17ను మరుగున పరచాలని కాంగ్రెస్ చూసినా, తమ సిద్ధాంతానికి అనుగుణంగా చరిత్రను మార్చాలని కమ్యూనిస్టులు చూసినా బీజేపీ చూస్తూ ఊరుకోదు. చరిత్రను చరిత్రగానే చెప్పాలి రాజకీయ రంగులు పులమకూడదు. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే అని గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా, జలగం రంజిత్ రావు, కుసుమ సతీష్, సిద్ధం నరేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, నాయకులు కందిమల్ల మహేష్, తాబేటి వెంకట్ గౌడ్, పొనుగోటి వెంకట్ రావు, ఆడెపు వెంకటేష్, అంకాల జనార్ధన్, బైరి మురళీకృష్ణ, కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డి, బైరి శ్యాంసుందర్, బండి సాంబయ్య యాదవ్, సంగని జగదీశ్వర్, అంబాల రాంగోపాల్, గోగికార్ అనిల్, టేకుమట్ల రేణుక, మాదాసు రాజు, కూచన క్రాంతి, విట్టల్ దాసు బోరహ, మహమ్మద్ రఫీ, రేపల్లె స్వర్ణజ, కోమాకుల నాగరాజు, సుంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### బీజేపీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



**ఆత్మకూర్, సెప్టెంబర్ 17(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించాలని కోరారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలను, రజాకార్ల దౌర్జన్యాలను ఎదుర్కొన్న ప్రజల పోరాటాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వ భవనాల్లో జాతీయ జెండాతో పాటు విమోచన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని, హైదరాబాద్‌లో 'హైదరాబాద్--తెలంగాణ విమోచన మ్యూజియం', ప్రతి జిల్లాలో 'తెలంగాణ విమోచన స్మృతి కేంద్రాలు' ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, రజాకార్ల దౌర్జన్యాలకు గురైన కుటుంబాలను గుర్తించి వారి త్యాగాలను భావితరాలకు పరిచయం చేయాలని కోరారు. అలాగే తెలంగాణ విమోచన పోరాటానికి సంబంధించిన చారిత్రక ఆధారాలు, పుస్తకాలు, ఫొటోలను భద్రపరిచేలా స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, గురిజాల శ్రీరామ్‌రెడ్డి, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్‌కుమార్, ఇర్సండ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, మామూనూరి శ్రీనివాస్, పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, జక్కుల మహేందర్, దినేష్, సునీల్‌రెడ్డి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే దొంతి లక్ష్యం



**నర్సంపేట, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అభివృద్ధి కోసమై స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సిసి రోడ్ల నిర్మాణానికై 35 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయగా నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ సహకారంతో రోడ్డు నిర్మాణ పనులను. ఓబిసి జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ నర్సంపేట పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు తీసుకు వెళ్తున్న ప్రియతమ నాయకులు దొంతి మాధవరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం 18వ వార్డు అభివృద్ధికి 35 లక్షల రూపాయల నిధులను కేటాయించి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న ఎమ్మెల్యేకి వార్డు ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కర్స్ రమేష్,వార్డు అధ్యక్షులు బీట్ల మనోహర్,వార్డు ఉపాధ్యక్షులు నకినబోయిన మహేష్,కాంగ్రెస్ నాయకులు కందకట్ల వీరేశం,గుంటి అశోక్,యూత్ నాయకులు బత్తుల శివకుమార్,బొల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి హనుమకొండ బస్టాండ్ మీదుగా లోకల్ బస్సులు

### టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ ఆర్ఎం భవానీ ప్రసాద్



**మట్టెవాడ, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ):** ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వరంగల్ కాజీపేట మధ్య అదనంగా లోకల్ బస్సులు హనుమకొండ బస్టాండ్ మీదుగా నడపనున్నట్లు వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సోమరాజు భవాని ప్రసాద్ తెలిపారు. 1డీ పేరుతో ప్రతిరోజు 46 ట్రిప్పులను తిప్పడం జరుగుతుందని ఆయన వివరించారు. వరంగల్ నుండి హనుమకొండ చౌరస్తా, హనుమకొండ బస్టాండ్, కాళోజీ కళాక్షేత్రం, బాలసముద్రం, అదాలత్ మీదుగా కాజీపేటకు పోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాజీపేట నుండి అదాలత్, బాలసముద్రం, కాళోజీ కళాక్షేత్రం, అశోక జంక్షన్, హనుమకొండ చౌరస్తా మీదుగా వరంగల్‌కు ఈ బస్సులు నడపడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని హనుమకొండ సెంట్రల్ బస్టాండ్ నుంచి దూర ప్రాంతాలకు బస్సులు ఉండడం వలన వాటిని అనుసంధాన పరిచే క్రమంలో 1డీ బస్సులను నడపడం జరుగుతుందని వివరించారు. వరంగల్-కాజీపేట రైల్వే ప్రయాణికులు కూడా హనుమకొండ బస్టాండ్ కు రావడానికి కాస్త ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తాము గ్రహించామని దీనికి అనుగుణంగా 1డీ బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మరిన్ని ట్రిప్పులు పెంచడానికి కూడా ప్రయత్నిస్తామన్నారు. గతంలో తిరుగుతున్నట్లుగానే మరికొన్ని లోకల్ బస్సులు పెట్రోల్ పంపు, పబ్లిక్ గార్డెన్ ద్వారా కూడా నడుస్తాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకొని ఆర్టీసీని మరింతగా ఆదరించాలని ఆర్ఎం భవాని ప్రసాద్ కోరారు.

# అపన్ తాండెమా..అపన్ రాజ్‌తో ఆత్మగౌరవానికి అంకురార్పణ

### కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు స్వర్ణయుగం : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే



**మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** అపన్ తాండెమా..అపన్ రాజ్‌తో గిరిజనుల ఆత్మగౌరవానికి అంకురార్పణ జరిగిందని, గిరిజనుల అభివృద్ధి అంటే ఆర్థిక ప్రగతి మాత్రమే కాదని.. వారి చరిత్ర సాంస్కృతి సాంప్రదాయాలకు గౌరవం కూడా అంతే ముఖ్యమని కేసీఆర్ ప్రభుత్వం చాటి చెప్పిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుల సమావేశం మంగళవారం మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై మాట్లాడారు. తండాలో పుట్టిన బిడ్డకు చేతిలో పుస్తకం...రైతు చేతిలో పట్టా... సాగుకు పెట్టుబడి... యువత చేతికి నైపుణ్యం...కుటుంబానికి సంక్షేమ భరోసా తండాకు స్వయంపాలన.. ఈ మార్పులన్నిటికీ ఒకే అభివృద్ధి దిశగా నడిచిన నాయకత్వం కేసీఆర్ ది అని కొనియాడారు. రాష్ట్రంలో 6% శాతం ఉన్న గిరిజనులకు జనాభా ప్రాతిపదికన 6% శాతం నుండి 10% శాతం రిజర్వేషన్లను పెంచిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌కు ఈనెల 17న తండా తండాలో పాలాభిషేకాలు చేసి మన జాతి అభివృద్ధికి పాటుపడినందుకు కృతజ్ఞతలు తెలియజేద్దాం అని అన్నారు.మా తండాలో మా రాజ్యం మా తండాలను గిరిజన గూడాలను 3146 ప్రత్యేక గిరిజన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన కెసిఆర్‌కు రుణ పడి ఉంటామన్నారు. ఈరోజు గిరిజనులకు 3146 మంది సర్పంచులుగా 25 వేలకు పైగా వార్డు సభ్యులుగా రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారు అంటే అది కెసిఆర్ పుణ్యంమే అని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు మా తండాలకి వచ్చి తండాలు అభివృద్ధి చెందుతున్నాయి కనుక మా తండాలను ప్రత్యేక పంచాయతీ కేటాయించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, హరీష్ రావుకు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు జాతి మొత్తం ఋణ పడి ఉంటామని తెలియజేస్తున్నానన్నారు. అందుకోసమే ఈ నెల 17న ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేయాలని తెలుపునిచ్చారు. కెసిఆర్ పాలనలో తమకు జరిగిన అభివృద్ధిని గుర్తుచేసు కుంటున్న గిరిజనులు.. మళ్లీ కెసిఆర్ నాయకత్వమే రావాలని కోరుకుంటున్నారు గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడి వారి హక్కులకు భరోసా ఇచ్చే పాలన కావాలంటే అది కెసిఆర్ తోనే సాధ్యమని గిరిజన్లో బలమైన ముద్రపడ్డదని తెలిపారు. "మళ్లీ కెసిఆర్.. మళ్లీ గిరిజన సంక్షేమం.. మళ్లీ స్వర్ణ యుగం"అనే ఆకాంక్ష గిరిజన గుడాలలో బలంగా వినిపిస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతిని ధులు, మాజీ అధ్యక్షులు,కౌన్సిలర్లు,గిరిజన సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి

**నర్సంపేట, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టం. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన రోజును 'తెలంగాణ విమోచన దినోత్సవం' గా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సెప్టెంబర్ 17ను 'విలీన దినం ప్రజా పాలన దినం' అంటూ పేర్లు మార్చినంత మాత్రాన చరిత్ర మారదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చారిత్రక దినోత్సవం అసలు స్ఫూర్తిని మరుగునపరచడం ప్రజా పాలన కాదు,అది చరిత్రపై రాజకీయ ప్రయోగం అని అన్నారు,సెప్టెంబర్ 17ను అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా నిర్వహించాలని సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం, ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టిపడేయడం మానుకోవాలని అన్నారు. అనంతరం బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ



హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావు. వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి, అంతిమ లక్ష్యాలు వేర్వేరు అని వివరించారు. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే"అని రానా ప్రతాప్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో ఫ్లోర్ లీడర్ 28వార్డ్ కౌన్సిలర్ జూలూరి రోజా రాణి,రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ వద్దేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా నాయకులు గద్దం ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు అబోతు రాజు యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంగేమ్ శంకర్,నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు అంబేత్కర్ నల్లబెల్లి అధ్యక్షులు తడక వినయ్ గౌడ్, చెన్నరావుపేట అధ్యక్షులు శేఖర్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్,ఎర్ర రాజు,బీజేపీ పట్టణ నాయకులు విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు,అల్లం నిఖిల్ ,ముత్యాల శ్రీనివాస్,సామల ప్రవీణ్ కుమార్,నూనె రంజిత్,అజీమ్, అనిల్,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన సిఐని కలిసిన నాయకులు

**చిట్యాల, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** ధర్మ సమాజ్ పార్టీ చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై చిట్యాలకు వచ్చిన నూతన సిఐ వై.సతీష్‌ను మంగళవారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు పుల్లా అశోక్ మండల అధ్యక్షులు పర్లపల్లి కుమార్ మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ ఎంజెఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రాజ్ కుమార్,శనిగరపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



**చిట్యాల, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** భారత ప్రభుత్వం ప్రఖ్యాత ఇంజనీర్ భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినమైన సెప్టెంబర్ 15వ తేదీని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు. అందులో భాగంగా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్లో మంగళవారం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం రాకముందే కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ జిల్లాలో కృష్ణరాజ సాగర డ్యాం మహారాష్ట్రలోని పూణేలో ఆటోమెటిక్ లూయిస్ గేట్ హైదరాబాదులోని మూసీ నదిపై వరదలు రాకుండా బ్రిడ్జిల నిర్మాణం చేశారు. అందుకే మన భారత ప్రభుత్వం ఇతన్ని భారతరత్న బిరుదు ఇచ్చి ఘనంగా సన్మానించారు. అందుకే విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని చదువులో ముందుండి సమాజానికి దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## గణపురం బీజేపీ కన్వీనర్‌గా మంద మహేష్



**గణపురం, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** భారతీయ జనతా పార్టీ గణపురం మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన మంద మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిదర్ రెడ్డి మహేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. మంద మహేష్ గతంలో ఏబీవీపీ, బీజేవైఎంలో వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించారు. 2009 నుంచి 2011 వరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తగా, 2014 నుంచి 2017 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 2017 నుంచి 2021 వరకు భూపాలపల్లి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా, 2021 నుంచి 2024 వరకు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, 2024 నుంచి 2026 వరకు బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంద మహేష్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిదర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి, జన్నె మొగిలి, లింగంపల్లి ప్రసాద్ రావు, వెన్నంపల్లి పాపన్న, కన్నం యుగంధర్, నాగపురి రాజమౌళి గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుప్పటి భద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవికిరణ్, దొంగల రాజేందర్, పెండ్యాల రాజులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ ఆలయ భూమిపై ఆక్రమణ యత్నం!



**గణపురం, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని కర్కపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయానికి గత నాలుగు దశాబ్దాలకు పైగా కేటాయించిన 10 గుంటల స్థలాన్ని ఓ వ్యక్తి తనకు చెందినదంటూ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామస్తులంతా ఏకమై హనుమాన్ విగ్రహం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి సంబంధించిన 10 గుంటల స్థలం చుట్టూ స్తంభాలను నాటి తమ నిరసనను తెలిపారు. ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలనే సంకల్పంతో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 40 ఏళ్లుగా ఈ స్థలం హనుమాన్ ఆలయానికి, గ్రామానికి సంబంధించినదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆలయ స్థలాన్ని ప్రభుత్వ రికార్డుల్లో ఆలయ భూమిగా నమోదు చేసి శాశ్వత రక్షణ కల్పించాలని కోరారు. రెవెన్యూ అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని, ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి



**చిట్యాల, సెప్టెంబర్15 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కల్పిత నాయకుడు అని పుస్తకం రాసి అవమాన పరిచిన హమారా ప్రసాద్‌పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు తెలంగాణా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసిన దానికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేసి పూల మాల వేసి నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ భారత దేశంలో దాదాపు 70 కోట్ల ప్రజల ఆరాధ్య దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కల్పిత నాయకుడు అని అవమానిస్తూ పుస్తకం రాసిన దానిని నిషేధిస్తూ హమారా ప్రసాద్ పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే తెలంగాణ రాష్ట్ర శాసన సభలో దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసి అవమాన పరిచిన ఎమ్మెల్సీలు తాత మధుసూదన్ నవీన్ రెడ్డిల పై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో హక్కులు రిజర్వేషన్లు ఓటు హక్కుతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి సంబందించినవి కల్పించారని వాటి వలన ప్రజలు నాటి నుండి నేటి వరకు అన్నీ రంగాలలో ఫలాలను పొందుతూ స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పిత నాయకుడు కాదు ప్రపంచ మేధావి అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమారా ప్రసాద్ కుమార్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని పుస్తకాన్ని నిషేదించాలని మరియు దళిత స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన తాత మధు నవీన్ రెడ్డిలను పదవుల నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్ మండల నాయకులు గడ్డం సదానందం చిలుముల చేరాలు గోల్కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సూచనలను సైతం పట్టించుకోని పంప్‌హౌస్ అధికారులు

### సర్పంచ్ మారబోయిన ప్రభాకర్



**శాయంపేట, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని జోగంపల్లి చలివాగు ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకూ తగ్గిపోతుండటంపై స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులో కనీసం 17 అడుగుల నీటిమట్టం కొనసాగించాల్సి ఉన్నప్పటికీ, పంప్‌హౌస్ అధికారులు మోటార్లను నడుపుతూ నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని సర్పంచ్ మారబోయిన ప్రభాకర్ ఆరోపించారు. మంగళవారం రైతులతో కలిసి చలివాగు ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో 17 అడుగుల నీటిని నిల్వ ఉంచిన అనంతరం అదనంగా వచ్చే నీటిని మాత్రమే ఇతర ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుందని అన్నారు. కానీ ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయి బొందలు తేలే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆదేశాల మేరకు పలుమార్లు పంప్‌హౌస్‌ను బంద్ చేయించినప్పటికీ, అధికారులు మళ్లీ మోటార్లు నడుపుతూ నీటిని తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సూచనలు చేసినప్పటికీ ఆయన మాట లెక్కచేయకుండా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు.చలివాగు ప్రాజెక్టు నీటిపై ఆధారపడే రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే నీటి తరలింపును నియంత్రించాలని సర్పంచ్, రైతులు డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో తప్పనిసరిగా 17 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించి, అదనపు నీటిని మాత్రమే ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు లక్కం రాంబాబు, కవటం ప్రభాకర్, నరసయ్య, కర్ణాకర్, స్వర్గం ప్రభాకర్, రవి, సదానందం, బిక్షపతి నరేష్,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో గుంతల రోడ్డుకు మరమ్మతులు

### రామకృష్ణ ఆటో యూనియన్ సభ్యులకు స్థానికులు, వాహనదారుల అభినందనలు



**నర్సంపేట, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట నుండి నల్లబెల్లి వరకు వెళ్లి ప్రధాన రహదారి వరకు సాగే రోడ్డు అధ్వాన్నంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రామకృష్ణ ఆటో యూనియన్ సభ్యులు ముందుకు వచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డుపై ప్రమాదకరంగా మారిన పెద్ద గుంతలను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, 50వేల రూపాయల వారి సొంత ఖర్చులతో ట్రాక్టర్ల సహాయంతో మట్టి మొరంతో గుంతలను పూడ్చివేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. మాదన్నపేట నుండి భానోజీపేట, చంద్రయ్యపల్లి వైపు వెళ్లే ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు వాహనదారులు రోజువారీ రాకపోకలకు ఈ గుంతల వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతుండడంతో, సమస్య తీవ్రతను గుర్తించి స్పందించినట్లు చెప్పారు. యూనియన్ సభ్యులందరూ స్వచ్ఛందంగా చందాలు వేసుకొని ట్రాక్టర్ ద్వార మొరం తెప్పించి గుంతలను పూడ్చి వేసినట్లు వెల్లడించారు. తమ నిత్య ప్రయాణ మార్గంలో ఎదురవుతున్న ఇబ్బందికి అధికారుల కోసం వేచి చూడకుండా, స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు చేపట్టిన రామకృష్ణ ఆటో యూనియన్ సభ్యులను స్థానిక ప్రజలు, వాహనదారులు గ్రామీణులు అభినందించారు. సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే ఈ మార్గానికి శాశ్వత బీటీ రోడ్డు నిర్మించాలని ఆటో యూనియన్ ప్రతినిధులు గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.


## వినాయక ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు : ఎస్ఐ



**గణపురం, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** వినాయక ఉత్సవాల నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించి డీజే సౌండ్ సిస్టంలు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని గణపురం పోలీసులు హెచ్చరించారు. మండల పరిధిలోని డీజే నిర్వాహకులకు మంగళవారం పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి. అశోక్ మాట్లాడుతూ... వినాయక మండపాల వద్ద, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నిర్వహించే ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టంలను వినియోగించరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, పోలీసుల సూచనలు పాటించకపోయినా బాధ్యులపై చర్యలు తప్పవని ఎస్ఐ స్పష్టం చేశారు.

## పూసపల్లి ఓసీని వెంటనే ప్రారంభించాలి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు పూసపల్లి ఓపెన్‌కాస్ట్ (ఓసీ) ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. ఓసీ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం చెల్లించాలని, 21 క్వార్టర్స్‌లో నివసిస్తున్న వారికి క్వార్టర్స్‌ను అప్పగించాలని కోరారు. సింగరేణి విద్యుత్‌ను తొలగించిన ప్రాంతాలకు ప్రభుత్వ విద్యుత్ సరఫరా కల్పించాలని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో సొంత ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇల్లందు ప్రాంతాన్ని సింగరేణి దత్తత తీసుకుని సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, పార్టీ సభ్యులు మన్యం మోహన్‌రావు, షేక్ ఖాదర్, మాదా రపు వెంకటేశ్వర్లు, సర్వన్ కుమార్, కొడేం బోస్, ఆలేటి సంధ్య, కల్లేపల్లి మరియా పాల్గొన్నారు.

## మాదిగలను ప్రభుత్వం ఆదుకోవాలి



**చిట్యాల,సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలోని మాదిగ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని వివిధ పథకాల పేరుతో వారిని ఆర్థికంగా ఆదుకొని వారి కుటుంబాలను బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ నాడు దొరల భూస్వాముల పెత్తందారుల పాలనలో మాదిగలు వెట్టి చాకిరి పనులు చేశారని దాంతో నాటి కాలంలో విద్యకు జ్ఞానానికి సంపాదనకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా మాదిగ కులస్తులను ఎదగకుండా చేశారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన రాసిన భారత రాజ్యాంగం ఫలాలు కొంత మేరకు అందడం వలన నేడు మాదిగలు కొన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ఇంకా అనేక అంటరానితనానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటూ బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ తిరుపతి



**చిట్యాల, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ కనకం తిరుపతిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర (రిజిస్టర్డ్ 71/2026) అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినట్లు డాక్టర్ కనకం తిరుపతి తెలిపారు. రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో డాక్టర్ కనకం తిరుపతికి నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ కనకం తిరుపతి విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ఉస్మానియా యూనివర్సిటీ లో అనేకమంది విద్యార్థి నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీలేని పోరాటం చేశారని వ్యక్తిగత జీవితాన్ని ఉద్యోగాన్ని వదిలి తెలంగాణ వచ్చేవరకు కొట్లాడారని ఎంతో మంది విద్యార్థులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయనకు రాష్ట్రస్థాయిలో ఉద్యమకారులతో ఉన్న పరిచయం సొంత జిల్లా భూపాలపల్లి నాయకులతో విద్యార్థు లతో విద్యార్థి నాయకులతో ఉన్నటువంటి సత్సంబంధాలు రానున్న రోజులలో సంఘానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకం తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని గుర్తించి వారికి సరైన న్యాయం చేయాలని ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు పెన్షన్ ఇండ్ల పట్టాలు హెల్త్ కార్డులు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. తన నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమార స్వామికి అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలివేరు రమేష్ ఓరుగంటి ఆనంద్ కు ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి ఎనలేనిది





**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం), సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన చర్యలు ఎనలేనివని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ఎస్టీ నాయకత్వం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మంగళవారం ఇల్లందులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎస్టీ ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గిరిజనుల చిరకాల సమస్యగా ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించి అర్హులైన రైతులకు పట్టాలు అందించినట్లు తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు కృతజ్ఞతగా సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రతి తండా, గూడెంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరిప్రియ నాయక్ ఆరోపించారు. లగచర్ల ఘటనలో గిరిజనుల భూముల విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలు గమనించారని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో పాటు ఎస్టీ, ఎస్సీ, యువ డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు తమ ఓటు హక్కుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో టీజీబీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.రంగనాథ్, తెలంగాణ ఉద్యమ నాయకులు నియోజకవర్గ నాయకులు సూర్ణపాక సత్యనారాయణ, జెకె శ్రీను బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ జబ్బార్, మాజీ మండల అధ్యక్షుడు శీలం రమేష్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు భూక్య దల్‌సింగ్, టేకులపల్లి మండల మాజీ అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, బయ్యారం మండల మాజీ అధ్యక్షుడు తాత గణేష్, టేకులపల్లి సర్పంచ్ బోడబాలు నాయక్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బర్మావతులాల్‌సింగ్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ బండారి శీను, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# రేపు శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం : కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** సెప్టెంబర్ 17న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్ర పటానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 ఏళ్ల శిక్ష

## రూ.41,500 జరిమానా విధించిన న్యాయస్థానం

**ఖమ్మం, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడు మరుపల్లి రాంబాబుకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.41,500 జరిమానా విధిస్తూ మొదటి అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు, ఖమ్మం న్యాయమూర్తి శివ రంజని తీర్పు చెప్పారు. ఖమ్మం వన్ టౌన్ లో క్రైమ్ నంబర్ 19/2024, సెక్షన్లు 307, 294(బి), 324, 506 ఐపీసీ కింద ఖమ్మం చెరువు బజార్ చెందిన మరుపల్లి రాంబాబు 35 సం,,పై నమోదు అయిన కేసులో దర్యాప్తు అనంతరం పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది. కేసు దర్యాప్తు అధికారులు ఎస్సై కె.వెంకటేష్, ఎస్సై యయాతిరాజ్, ఆధ్వర్యంలో దర్యాప్తు పూర్తిచేశారు. కేసు విచారణలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాపని స్వప్న న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా సహకరించిన బ్రీఫింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, పోలీసు అధికారులు, కోర్టు లైజన్ సిబ్బంది, ప్రాసిక్యూషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ఎమ్మెల్యే కృషితో అభివృద్ధిపథంలో నియోజకవర్గం

## కాంగ్రెస్ సీనియర్ నేత జలగం కృష్ణ గౌడ్



**కరకగూడెం, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషితో పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని కరకగూడెం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ జలగం కృష్ణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మారుమూల ప్రాంతమైన పినపాక నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నిధులు తీసుకురావడం అభినందనీయమని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గానికి రూ.186 కోట్ల నిధులు విడుదల చేయించేందుకు ఆర్‌డబీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఒప్పించి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి జరిగి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జలగం కృష్ణ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆత్మ ఆధ్వర్యంలో ఆర్పీఎల్ శిక్షణ


**ఏన్కూరు, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు రైతు వేదికలో మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో ఆర్పీఎల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పురుగుమందుల వల్ల మానవ ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలు, పంటలకు అనుకూలమైన మందుల ఎంపిక, సరైన మోతాదులో వినియోగం, వ్యక్తిగత రక్షణ పరికరాల వాడకం, మందుల పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట కోతకు ముందు పాటించాల్సిన నిరీక్షణ కాలం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటల్లో పురుగు, తెగులు సమస్యలను గుర్తించి, అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను ఉపయోగించాలని సూచించారు. రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ , కేవీకే కొత్తగూడెం ఇన్‌చార్జి భరత్ , ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం



నాయక్ , మాజీ ఎంపీటీసీ ధర్మారావు , ఆత్మ డైరెక్టర్ , ఏఓ నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో పంటల సాగు, పురుగుమందుల వినియోగం, రబీ పంటల ప్రణాళిక, డిజిటల్ క్రాప్ సర్వేకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి, ఆరోగ్యకరమైన, నాణ్యమైన పంటల ఉత్పత్తికి కృషి చేయాలని అధికారులు సూచించారు.

# పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడం పట్ల హర్షం

## ఉప సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి గాండ్ల సురేష్



**మణుగూరు, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించడం పట్ల రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గాండ్ల సురేష్ హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామపంచాయతీల అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు, స్థానికంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కారం చేసుకోవడానికి పంచాయతీలకు గొప్ప అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మణుగూరు మండలం ఉప సర్పంచ్ల సంఘం కార్యదర్శి గోరంట్ల కనకయ్య, ఉపసర్పంచ్లు కోటం మనోజ్ కుమార్, కొమరం మహేష్ కుమార్, కొమరం ధనలక్ష్మి, కొమరం మధు తదితరులు పాల్గొన్నారు..

# వ్యభిచార ముఠా నిర్వాహకుడిపై పీడీ యాక్ట్ ప్రయోగం



**ఖమ్మం, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలను వ్యభిచారంలోకి దింపి ఆర్థిక లాభాలు పొందుతున్న బత్తుల బాలకృష్ణ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, చిరుమర్రి గ్రామానికి చెందిన నిందితుడు బత్తుల బాలకృష్ణ ఆర్థిక లాభాల కోసం జిల్లాలో వ్యభిచార గృహాలను నిర్వహిస్తూ, మహిళలను వ్యభిచారంలోకి తీసుకువచ్చే అసాంఘిక, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడు బాలకృష్ణపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో, అనైతిక రవాణా, వ్యభిచార నిరోధక చట్టం కింద కేసులు నమోదయ్యాయి. 2026 జనవరి 6న విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం గాంధీచౌక్‌లోని ఓ లాడ్జిలోని గదిని పోలీసులు దాడి చేశారు. వ్యభిచార కార్యకలాపాల కోసం లాడ్జిలో గది పొందేందుకు అధిక మొత్తంలో డబ్బు చెల్లించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బాలకృష్ణ, మెరెడ్డి సత్యవతి, లాడ్జి మేనేజర్ అలకుంట్ల శ్రీకాంత్‌తో కలిసి కుట్ర పూరితంగా వ్యవహరించి నట్లు తెలిపారు. కాకినాడకు చెందిన మహిళను ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని వ్యభిచారంలోకి తీసుకువచ్చినట్లు ఖమ్మంకు తరలించి లాడ్జి గదిలో ఉంచి, కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడి నేర ప్రవర్తనను నిరోధిం చేందుకు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం, 1986 (పీడీ యాక్ట్) సెక్షన్ 3(2) కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసి చంచల్‌గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.

# పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కేసీఆర్‌కు పోలిక ఎక్కడిది?

## బీఆర్ఎస్ నేతల నిరాధార ఆరోపణలు ఖండించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలను ఎమ్మెల్యే కోరం కనకయ్య తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఇల్లందులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ కేవలం రూ.1 జీతం తీసుకుంటున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ నాయకులకే చెల్లిందని విమర్శించారు. కోట్ల రూపాయల జీతం తీసుకుంటూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పోలిక ఎక్కడుందని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి వ్యవస్థలో అనేక లోపాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ధరణి కారణంగా ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. 22ఏ భూముల అంశం ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కొత్తగా తీసుకొచ్చింది కాదని కోరం కనకయ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచే ఈ సమస్య కొనసాగుతోందని, దానిని సరిదిద్దేందుకు మంత్రి పొంగులేటి నిరంతరంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని కోరం కనకయ్య తెలిపారు.

# ఉద్యమకారుడి జన్మదిన వేడుకలు



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి ట్రిబుల్ షూటర్ హరీశ్‌రావు అభిమాని అజ్మీర బౌసింగ్ సింగ్ నాయక్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, పార్టీ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందుతో పాటు టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.రంగనాథ్, ఇల్లందు మండల మాజీ అధ్యక్షుడు శీలం రమేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు జబ్బర్, నియోజకవర్గ నాయకుడు దల్‌సింగ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం : ఎస్సై



**ఏన్కూరు, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** శాంతి భద్రతల పరిరక్షణ తమ ప్రధాన లక్ష్యమని ఏన్కూరు ఎస్సై ఎన్ సంధ్య అన్నారు. జిల్లా సిపి, కల్లూరు ఏసీపి, సీఐ ఆదేశాలను తు చ తప్పకుండా పాటిస్తూ ,శాంతి భద్రతల పరిరక్షణపై ప్రధాన దృష్టి సారించామన్నారు .తమ పోలీస్ సిబ్బంది సహకారంతో కేసుల త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు .దొంగతనాలు, పేకాట, డ్రగ్స్ తదితర వాటి నియంత్రణకు పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని ఎస్సై సంధ్య కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ,సోదర భావంతో కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీసులకు సహకరించాలని ఎస్సై సంధ్య అన్నారు.

# మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభం : ఎంఈఓ



**పినపాక, సెప్టెంబర్ 15,(పీపుల్స్ డైరీ) :** పినపాక మండల స్థాయి పాఠశాలల 70వ క్రీడా పోటీలు -- 2026--27 ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేశారు. ఈ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జానంపేటలో జరగనున్నాయని మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య తెలిపారు. సెప్టెంబర్ 16న బాలురకు, 17న బాలికలకు పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలలోపు వేదికకు హాజరు కావాలని సూచించారు. అండర్-17 విభాగంలో 01-01-2010 తర్వాత జన్మించినవారు, కబడ్డీకి 55 కిలోల లోపు బరువు ఉండాలని, అండర్-14 లో 01-01-2013 తర్వాత జన్మించి 48 కిలోలలోపు ఉండాలని నిబంధన విధించారు. పోటీలకు వచ్చే ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలి. భోజన వసతి లేనందున లంచ్ బాక్స్, తాగునీరు వెంట తెచ్చుకోవాలని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నీట్‌లో సత్తా చాటిన నివేదన్



**పినపాక, సెప్టెంబర్ 15(పీపుల్స్ డైరీ) :** పినపాక మండలం బయ్యారం గ్రామానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ శ్రీరామ్ బృహస్పతి కుమారుడు నివేదన్ నీట్ ఆల్ ఇండియా ర్యాంకుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నీట్‌లో ప్రతిభ ఆధారంగా మహేశ్వరం మెడికల్ కాలేజీ, పటాన్ చెరువులో ఎంబీబీఎస్ సీటుకు నివేదన్ ఎంపికయ్యాడు. చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి, పట్టుదలతో కృషి చేసిన నివేదన్ మంచి ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం



**చెన్నూరు, సెప్టెంబర్ 15 (పీపుల్స్ డైరీ) :** కిష్టంపేట రైతువేదికలో మంగళవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (చీవీచీఖీ) ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిధిలోని ఐదు మండలాలకు చెందిన రైతు సోదరులకు రసాయన ఎరువులు, ప్రమాదకర క్రిమిసంహారక పురుగుమందులు వాడకుండా సహజ సిద్ధమైన పద్ధతుల్లో నాణ్యమైన పంటలు పండించే మెలకువలపై అధికారుల ద్వారా విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, భూసారాన్ని పరిరక్షించుకుంటూ సాగు వ్యయాన్ని తగ్గించుకోవడానికి, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికి ప్రకృతి వ్యవసాయమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 5 మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, కృషి సఖిలు, కిష్టంపేట, సుద్దాల, ఆదిలాపేట్ గ్రామాల సర్పంచ్‌లు, ౘవీజ డైరెక్టర్ జైనల్, సేంద్రీయ పంటలు పండించే రైతులు, పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com